


ఎండత్



ఆత్మకూరు(ఎం)కొరటికల్‌లో కర్రలనే విద్యుత్ స్తంభంగా వినియోగిస్తున్న దృశ్యం

వివరాలు స్ప్రెడ్‌లో...



ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్లలో ఎండిన వ్యవసాయ బావి

ఒకవైపు ప్రకృతి.. మరోవైపు పరిస్థితులు అన్నదాతను అధఃపాతాళానికి తొక్కేస్తున్నాయి. ఖరీఫ్ ప్రారంభంలో కురిసిన వానలు ప్రస్తుతం ముఖం చాటేయడంతో వరిపైర్లు ఎండిపోతున్నాయి. జిల్లాలోని సగం మండలాల్లో వర్షాభావ పరిస్థితులు అలుముకున్నాయి. దీనికితోడు విద్యుత్ సమస్య గుదిబండగా మారింది. రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్లు, వేలాడుతున్న విద్యుత్‌తీగలు యమపాశాలుగా మారాయి. వీటి బారిన పడి పశువులతోపాటు సామాన్యజనం ప్రాణాలు కోల్పోతున్నారు.

- వర్షాల్లేక ఎండుతున్న పైర్లు
- ముందుగా మురిపించి ముఖం చాటేసిన వరణుడు
- జిల్లాలో సగం మండలాల్లో వర్షాభావమే..
- వేధిస్తోన్న విద్యుత్ సమస్య
- మరమ్మతులకు నోచని ట్రాన్స్‌ఫార్మర్లు
- స్తంభాల్లేక కర్రలు నాటిన అన్నదాతలు
- తరచూ ప్రమాదాలు.. గాల్లో ప్రాణాలు



వివరాలు 2లో...



భువనగిరిలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

వరలక్ష్మీ.. నమోస్తుతే..

20



8

యాదాద్రిలో పవిత్రోత్సవాలు..

పరిసమాప్తి

- నేటినుంచి నిత్యకల్యాణోత్సవాలు



8

గొర్రెల పంపిణీలో అక్రమాలకు..

ఆస్కారంలేదు

- కలెక్టర్ అనితారామచంద్రన్



వరుణా చూపించు.. కరుణ

ఎండుతున్న పైర్లు

సగం మండలాల్లో వర్షాభావమే..

మొదట మరిపించాడు.. తర్వాత వంచించాడు

వేసవిని తలపిస్తున్న ఎండలు

అడుగంటుతున్న భూగర్భజలాలు

ఆందోళనలో అన్నదాతలు

ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు మురిపించడంతో రైతులు ఎంతో సంతోష పడ్డారు. ఈ ఏడాది వర్షాలకు ఢోకా ఉండదని వాతావరణశాఖ ఊదరగొట్టడంతో రైతులు ఆనందపడ్డారు. ఈ ఏడాది వ్యవసాయం లాభసాటిగా ఉంటుందనే రెట్టింపు ఆనందంగా జోరుగా సాగు ప్రారంభించారు. దుక్కులు దున్నారు. ఎరువు వేశారు. విత్తనాలు విత్తారు. ఈ ఏడాది తమ కష్టాలు గట్టెక్కుతాయని ఎంతో ఆశ పడ్డారు. మొదట్లో ఆశలు రేకెత్తించిన వరుణుడు ఆ తర్వాత ముఖం చాటేయడంతో పైర్లు వాడు ముఖం పట్టాయి. దీనికి తోడు ఎండాకాలాన్ని తలపించేలా ఎండలు మండుతున్నాయి. జలాశయాలు సైతం వట్టిపోవడంతో భూగర్భ జాలాలు అడుగంటాయి. రోజురోజుకు మొక్కలు తమ కళ్ల ముందే ఉరేసుకోవడంతో రైతులకూ గుండె ఆగినంత పనవుతోంది.

- ఆంధ్రజ్యోతి- యాదాద్రి/ బొమ్మలరామారం/ఆత్మకూరు (ఎం)

ముందుగానే రోహిణీకార్తెలోనే కురిసి రైతులను మురిపించిన వర్షాలు ముఖం చాటేసాయి. జూన్ చివరి వారం నుంచి ఇప్పటివరకు చెప్పుకోదగిన వర్షం పడక పోవడంతో గంపెడాశతో సాగు చేసిన వర్షాధార మెట్ట పంటలు వాడుతున్నాయి. సాగు నీటి వసతిలేని యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్నేళ్లుగా వర్షాభావ పరిస్థి



తులు ఎదుర్కొంటున్న రైతులు ఈ ఖరీఫ్ సీజన్‌లో కురిసిన వర్షాలకు ముచ్చటపడి తమ కష్టాలు గట్టెక్కిస్తాయన్న ఆశతో అప్పులకు వెనుకాడకుండా సాగు చేశారు. వర్షాలు ముఖం చాటేయడంతో మొక్కలు ఎదగకుండా మారిపోతున్నాయి.

జూన్‌లో కురిసిన వర్షాలతో జిల్లాలో రైతులు పత్తి, మొక్కజొన్న, జొన్న, కంది వంటి వర్షాధార పంటలతో పాటు వర్షాలు కురిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయనే ఆశతో వరి పైర్లను సాగు చేశారు. అయితే ప్రస్తుతం వరావర్షాభావంతో వర్షాధార పంటలు వాడిపోతున్నాయి. మొక్కజొన్న, జొన్న నేల ముఖం చూస్తున్నాయి. పత్తి ఆకులు వాడి వడలిపోతున్నాయి. వరికి నీరు అందక పొలాలు బీటలు వారుతున్నాయి వారం, పది రోజులు ఇదే వర్షాభావ పరిస్థితులు ఉంటే పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు తల్లడిల్లుతున్నారు.

జిల్లాలో సగం మండలాల్లో వర్షాభావమే..

యాదాద్రి భువనగిరి జిల్లాలోని 16 మండలాల్లో ఎనిమిది మండలాలు తీవ్రదుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. జిల్లా వ్యాప్తంగా జూన్ మాసంలో భారీ నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసినప్పటికీ, జూలై మాసంలో పూర్తిగా వర్షాలు లేకపోవడంతో సగం జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. ఈ వర్షాకాలపు సీజన్ జూన్ ఒకటో తేదీ నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు జిల్లాలో 8 మండలాల్లో 25 నుంచి 60 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. దీంతో సాగుచేసిన పంటలకు నీరందక మెట్టపంటలు పూర్తిగా వాడిపోతున్నాయి. జిల్లాలో జూన్ మాసంలో సాధారణ సగటు వర్షపాతం 96.8 మి.మీకాగ, 86 శాతం అధికంగా నమోదైంది. జిల్లాలోని అన్ని మండలాల్లో సగటున 179.9 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత జూన్ చివరి వారం నుంచి వరణుడు కరుణించలేదు. జూలై వరకు సాధారణ సగటు వర్షపాతం 289 మి.మీకాగా, 269 మి.మీ మాత్రమే నమోదైంది.. దీంతో జిల్లాలోని బొమ్మలరామారం, మోటకొండూరు, యాదగిరిగుట్ట, ఆలేరు, తుర్కపల్లి, అడ్డగూడూరు, రాజాపేట, ఆత్మకూర్ మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. మోత్కూరు, భువనగిరి, చౌటుప్పల్, వలిగొండ మండలాల్లో కూడా పంటల పరిస్థితి ఆశాజనంగా లేనందున రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

రైతుల పరిస్థితి అగమ్యగోచరమే..

జిల్లాలో వర్షాధారమైన పత్తి, మొక్కజొన్న, జొన్న, కంది సాధారణ విస్తీర్ణం కంటే గణనీయంగా పెరిగింది. సాధారణంగా 40వేల హెక్టార్లలో సాగుచేసే పత్తి ఈ సీజన్‌లో దాదాపు 60వేల హెక్టార్లకు చేరుకుంది. కందిని రెట్టింపు స్థాయిలో 4.500 హెక్టార్లలో సాగు చేస్తున్నారు. మొక్కజొన్న, జొన్న పైర్లు కూడ సాధారణ విస్తీర్ణం కంటే ఎక్కువగా సాగు చేస్తున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇప్పటికే రాజాపేట, బొమ్మల రామారం, తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలాల్లో వర్షాధారంగా సాగు చేస్తున్న పైర్లు చేతికి వచ్చేలా లేవు. మిగతా మండలాల్లో రైతుల పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. మండలకేంద్రమైన బొమ్మలరామారంతో పాటు మల్యాల, మర్యాల, చౌదరిపల్లి, బోయినిపల్లి, తిమ్మాపూర్, చీకటిమామిడి, మరి కొన్ని గిరిజన తండాల్లో రైతులు వర్షాధారమైన మొక్కజొన్న, జొన్న, కంది పైర్లను ఎక్కువగా సాగు చేశారు. వ్యవసాయ శాఖ అంచనా మేరకు మండలంలో మొక్కజొన్న 300, జొన్న 350, కంది 200 హెక్టార్లలో సాగు చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వర్షాధార పంటల సాగు సగానికి సగం తగ్గింది. ీ సకాలంలో వర్షాలు కురవక చేతికి అందని పరిస్థితి ఏర్పడింది.

గుండె తరుక్కుపోతోంది.

నేను రెండున్నర ఎకరాల్లో మొక్కజొన్న, మూడెకరాల్లో పత్తి, రెండు ఎకరాల్లో జొన్న సాగు చేశా. మొలకెత్తిన మొక్కలు మొగ్గ వేసే సమయంలో వర్షాలు పడకపోవడంతో గుండె తరుక్కుపోతోంది. వర్షం కురవకపోతే ఈ ఏడాది తీవ్రంగా నష్టపోతా.

ఏడు ఎకరాల్లో పైరు ఎండింది..



మా కుటుంబానికి 12 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. దీనిలో రెండు బావులు, ఒక బోరుబావి ఉన్నా నీరు నీరు అందుబాటులో లేదు. దీంతో ఆయన వర్షాధారంగా పత్తి, మొక్క జొన్న పంటలు సాగుచేసి జీవిస్తున్నా. ఐదు ఎకరాల్లో పత్తి, రెండు ఎకరాల్లో మొక్కజొన్నసాగు చేసి ఇప్పటివరకు రూ.30 వేలు పెట్టుబడిపెట్టా. 20రోజులుగా వర్షం చినుకుజాడలేక పోవడంతో పైర్లు నేల చూపు చూస్తున్నాయి. ఇప్పుడు వర్షాలు కురిసినా పంట చేతికి వచ్చే పరిస్థితి లేదు.

- నీల నర్సింహ, మొల్లగూడెం, రాజాపేట, యాదాద్రి భువనగిరి జిల్లా

పెట్టుబడి కూడా చేతికి రాదు...



తొలకరిలో వర్షాలు కురవడంతో జొన్న, మొక్కజొన్న సాగుచేశాం. నెలరోజుల నుంచి వర్షాలు లేక చేను మొత్తం వాడిపోతోంది. విత్తనాలు, దున్నకానికి పెట్టిన పెట్టుబడులు కూడ మీదపడుతున్నాయి. మేమెంతో ఆందోళనతో ఉన్నాం.

- బూక్యా సరోజ, జేతురాం తండా, తుర్కపల్లి

24 గంటల విద్యుత్ వద్దు మర్రో..

ప్రభుత్వం వ్యవసాయానికి అందిస్తున్న 24 గంటల కరెంట్‌తో ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ల గ్రామానికి చెందిన రైతు నిమ్మనగోటి మల్లయ్య వ్యవసాయ బావి పూర్తిగా ఒట్టిపోయింది. దీంతో ఐదు ఎకరాల వరి పైరు ఎండిపోయింది. నిరంతరవిద్యుత్‌తో మోటర్లు భూగర్భ జలాలు అడుగంటాయి. 24గంటల కరెంట్ వద్దంటూ రైతు మల్లయ్య శుక్రవారం తహసీల్దార్ నర్సింహ, విద్యుత్ ఏఈ రాములుకు వినతిపత్రం అందజేశాడు.



విద్యుత్ యమపాశాలు

● ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా అంతే.. ● పట్టించుకోని అధికారులు.. పొంచి ఉన్న ప్రమాదాలు



రాంనగర్ కాలనీలో కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్

■ తుర్కపల్లి/మోత్కూరు/భూధాన్‌పోచంపల్లి

జిల్లాలలోని పలు మండలాల్లో విద్యుత్ సమస్యలతో గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. ట్రాన్స్‌కో అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండనందున ఏ చిన్న సమస్య ఏర్పడినా గ్రామస్థులే పరిష్కారించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి, వెంకటాపూర్, మాధాపూర్ తదితర గ్రామాల్లో ఇనుప విద్యుత్ స్తంభాలు తుప్పుబట్టి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ అవుతూ ప్రమాదకరంగా మారాయి.ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు. మండల కేంద్రంలోని ఎస్సీకాలనీ సమీపంలో విద్యుత్ తీగలు చెట్లను ఆనుకొని ఉన్నా ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోవడం స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మండల కేంద్రంలో పాటు పలు గ్రామాల్లో నూతనంగా ఏర్పడ్డ కాలనీల్లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయక పోవడంతో స్థానికులే కర్రల సాయంతో ఇళ్లకు విద్యుత్ తీగలను ఏర్పాటు చేసుకున్నారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద చిన్నారుల చేతికి కూడా అందేలా ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. గతంలో ఇక్కడ రెండు మేకలు విద్యుదాఘాతానికి గురై మృతి




ఎస్సీ కాలనీ సమీపంలో చెట్లకు ఆనుకొని ఉన్న తీగలు

చెందాయి. అక్కడే మంచినీటి బావి కూడా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు. పోతాయగడ్డలో 11 కేవీ విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి.

అడ్డగూడూరు మండ లం లక్ష్మీదేవికాల్వ గ్రామంతో పాటు దామెర పిచ్చయ్య పొలం వద్ద చేతికందేంత ఎత్తులో విద్యుత్ తీగలు ఉన్నాయి. ధర్మారం, గట్టుసింగారం గ్రామాల్లో ఒరిగిన, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను తొలగించి రెండు నెలల క్రితం కొత్త స్తంభాలు వేసి విద్యుత్ తీగలు లాగకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది. మోత్కూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రతిసారి కిందికి వేలాడుతున్న ఈ తీగలపై చర్చ జరుగుతున్నా పరిష్కారం కరువైంది.

భూదాన్‌పోచంపల్లిలోని రాంనగర్‌కాలనీలోని మెయిన్ రోడ్డు, మహమ్మాయికాలనీ, పద్మశాలి సభా వేదిక వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు జనావాసాల మధ్య చేతికందేఎత్తులో ప్రమాదకరంగా ఉన్నాయి. మార్కండేయనగర్ కాలనీలోని ఇళ్ల మధ్య నుంచి హైటెన్షన్ విద్యుత్ తీగలు ఏర్పాటు చేశారు. ఆ సమస్యను పలుమార్లు అధికారులతో పాటు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తెచ్చినా పరిష్కారం కాలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెండేళ్లుగా స్తంభాలు ఇవ్వడం లేదు..



కాలనీ మొత్తానికి నాలుగు విద్యుత్ స్తంభాలే ఉన్నాయి. ఒక్కో స్తంభం నుంచి 10 నుంచి 20కర్రల సాయంతో సర్వీస్ వైరు ఏర్పాటు చేసుకున్నారు. మా కాలనీకి 30స్తంభాలు అవసరం. వీటిని మంజూరు చేయాలని రెండేళ్ల క్రితమే గ్రామ పంచాయతీ పాలకులు, ట్రాన్స్‌కో అధికారులకు ఫిర్యాదు చేశాం. ఇప్పటివరకు స్పందన లేదు.

- కొలను బిక్షపతి, తుర్కపల్లి

భావితరాల మనుగడ కోసమే హరితహారం: సామేల్


ట్రీగార్డులు అందజేస్తున్న రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ మందుల సామేల్

అడ్డగూడూరు: భావితరాల మనుగడ కోసమే హరితహారమని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. మండలంలోని ధర్మారం గ్రామంలో హరితహారంలో నాటిన మొక్కలకు ఏర్పాటు చేయడానికి రూ.30 వేల విలువ కలిగిన ట్రీగార్డులను శుక్రవారం అందజేసి మాట్లాడారు. గ్రామంలో నాటిన మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేసి సంరక్షించాలని కోరారు. అడవుల విస్తీర్ణం తగ్గినందునే వర్షాలు సరిగా కురవడం లేదన్నారు. అడువుల శాతం తక్కువగా ఉన్న మన జిల్లాలో మొక్కలు ఎక్కువగా పెంచాలన్నారు. మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మందుల విజయకృష్ణ, గ్రామ మహిళా సమాఖ్య సభ్యులు పట్టేటి సువర్ణ, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ రూథమ్మ, టీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జక్కుల యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు దావిద్, ఎస్‌ఎంసీ చైర్మన్ బోడ సుజాత, రమేష్, దాసు, సిహెచ్.పరశురాములు, ఎఫ్‌ఏ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విలేకరులపై దాడి చేసిన పోలీసులను శిక్షించాలి

మోత్కూరు: హైదరాబాద్ ప్రగతిభవన్ వద్ద టీవీ ఛానళ్ల రిపోర్టర్లపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నాయకులు డిమాండ్ చేశారు. మోత్కూరుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ జి.దశరథకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడు ఎస్ఎన్.చారి, అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ఎలిమినేటి జహంగీర్, నాయకులు ఎం.ప్రదీప్‌శర్మ, డి.సోంబాబు, శ్రీహరి, చేపూరి అనిల్, శ్రీనివాస్‌చారి, నర్సింగరావు, బి.వెంకటేష్, ప్రశాంత్, వెంకన్న గోవర్ధన్‌రెడ్డి, విష్ణు, యుగందర్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు: హైదరాబాద్ ప్రగతిభవన్ వద్ద టీవీ ఛానళ్ల రిపోర్టర్లపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీయూడబ్ల్యూజే(143) ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మారోజు మల్లయ్య, రాజశేఖర్, బాలకృష్ణ, వెంకన్న, సాగర్, కనకయ్య, మధు, నాగయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ఆలేరు: తీవ్రంగా కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందింది. ఎస్ఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని శారాజీపేటకు చెందిన పుట్టల లక్ష్మి అనే మహిళ ఆర్థిక ఇబ్బందులు తాళలేక సోమవారం ఇంట్లో ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తీవ్రంగా గాయపడిన ఆమెను చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిందని తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో 33 మందికి జరిమానా

భువనగిరి క్రైం: డ్రంకెన్ డ్రైవ్ కేసులో 33 మందికి జరిమానా విధించినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. వారం రోజులుగా నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 33మందిని పట్టుకొని శుక్రవారం భువనగిరి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఏడుగురికి ఒకరోజు జైలు, రూ.రెండు వేల రూపాయల జరిమానా, 26 మందికి రూ. రెండు వేల రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు.

తుంగతుర్తి కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శిగా సంతోష్‌కుమార్

అడ్డగూడూరు: తుంగతుర్తి కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శిగా నిమ్మల సంతోష్ కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మందాడి అనిల్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో గుడిపాటి నర్సయ్య, లింగయ్య తదితరులున్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

మోత్కూరు: మండలంలోని పలు గ్రామా ల్లో శుక్రవారం మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. శ్రావ ణమాసంలో వరలక్ష్మీ వ్రతం జరుపుకోవడంతో సిరిసంపదలు సమకూ రుతాయన్నది మహిళల నమ్మకం. ఉదయం నుం చే మహిళలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. మం డలంలోని బుజిలాపురం గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహి ళలు సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చింతల వరలక్ష్మీ, నాగలక్ష్మి, సుధ, బుచ్చమ్మ, విజయ, సరిత, పద్మ, రుక్మిణి, జానయ్య, మంజుల, పూజారులు ఎం.ప్రదీప్‌శర్మ, నవనీత్‌శర్మ పాల్గొన్నారు.

వంట గ్యాస్ రాయితీ ఎత్తివేతను ఉపసంహరించుకోవాలి

మోత్కూరు: కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై రాయితీ ఎత్తివేతను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి కల్యాణ్‌చక్రవర్తి డిమాండ్ చేశారు. మండలంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్‌పై రాయితీ ఎత్తివేసి పేద ప్రజలపై భారం మోపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్‌పై రాయితీని కొనసాగించాలని కోరారు. సమావేశంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. అయాజ్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎండి. జహంగీర్‌పాషా, పల్లె భిక్షం, కూరెళ్ల సో ములు, కూరెళ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

డిటెన్షన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

మోత్కూరు: కేంద్ర ప్రభుత్వం 5, 8 తరగతుల్లో డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలన్న ఆలోచనను ఉపసంహరించుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిటెన్షన్ విధానంతో పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతారన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, నాయకులు ఎస్.అరుణ, ఉపేందర్, పవన్, నవీన్ తదితరులు ఉన్నారు.

GOVERNMENT OF TELANGANA STATE

TELANGANA STATE MEDICAL SERVICES & INFRASTRUCTURE DEV. CORPORATION

(AN ENTERPRISE OF GOVT. OF T.S.)

Office of the Executive Engineer, TSMSIDC, Special Division in The Premises of District Head Quarter Hospital, First Floor, CENTRAL DRUG STORE BUILDING, Nalgonda Ph.No.08682 228252 : email: eenlgtsmsidc@gmail.com

Tender Notice No.02/EE/TSMSIDC/NLG/e-procurement/2017-18/ Dated : 04.08.2017.

The Executive Engineer, TSMSIDC NALGONDA Division invites Tenders for the 1). Renovation of Labour Room of PHC at Chandoor in Nalgonda District.t 2).Renovation of Labour Room of PHC at Nampally in Nalgonda District. Further details can be viewed at http//tender.e.procurement.gov.in or contact in Office Phone No. (08682) 228252.

sd/- EXECUTIVE ENGINEER

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
టౌన్ శాఖ, చిట్యాల - 508 114
టెలిఫోన్ : 08682-242368, ఫ్యాక్స్ : 08682-242125

డిమాండ్ ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం,2002లోని సెక్షన్ 13(2) క్రింద

మీ అభ్యర్థన మేరకు బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ వివిధ ఆస్తులపై ఆర్థిక సహాయ రూపంలో కాలానుగతంగా **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిట్యాల టౌన్ శాఖ** దిగువ తెలిపిన వివిధ రుణసౌకర్యాలను మంజూరు చేసింది. బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయడం ద్వారా మీచే తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ తెల్పబడినవి. బ్యాంకుకు బకాయివున్న రుణాలు చెల్లించడంలో మీరు విఫలమైనందున, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన మార్గదర్శక సూత్రాల ప్రకారం మీ ఖాతాలు నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించబడినవి. బ్యాంకుకు బకాయివున్న రుణాలు చెల్లించమని మిమ్మల్ని కోరుతూ రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీకు పంపిన **డిమాండ్ నోటీసులు** పోస్టల్ శాఖచే తిప్పిపంపబడినందున, ఈ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత పేరు:	హామీదారు:
శ్రీమతి సింగిరి కొండ శ్రవంతి భర్త శ్రీనివాస్ ఇం.నం.1-5-41/1G, ఓల్డ్ మారుతి నగర్, కొత్తపేట, చైతన్యపురి, హైదరాబాద్–500060	శ్రీ సింగిరి కొండ కృష్ణయ్య తండ్రి స్వర్గీయ శ్రీరాములు, ప్లాట్ నం.233, అష్టలక్ష్మి దేవస్థానం సమీపాన, రోడ్ నం.10, వాసవి కాలనీ, కొత్తపేట, సరూర్‌నగర్, హైదరాబాద్–500035

బకాయి మొత్తం: రూ.7,94,536/- + నెలవారీ విధానంలో 15.07.2017 నుండి వర్తింపుతో భవిష్యత్ వడ్డీ మరియు దానిపై ఖర్చులు.

స్థిరాస్తి వివరణ: (డాక్యుమెంట్ నం.1431/13, తేది: 05.02.2013 ద్వారా కవర్ చేయబడింది)

ఆస్తిషెడ్యూల్ (1): శ్రీ సింగిరికొండ కృష్ణయ్య తండ్రి స్వర్గీయ S. శ్రీరాములు పేరున గల రంగారెడ్డి జిల్లా., రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా, రామదాస్‌పల్లి గ్రామ పంచాయతీ క్రింద, ఇబ్రహీంపట్నం రెవెన్యూ మండలం, చింతపల్లిగూడ గ్రామం వద్ద గల సర్వే నం.9లో 261.42 చ.మీలకు సమానమైన 312.67 చ.గజాల విస్తీర్ణం, ప్లాట్ నం.269/A గల ఖాళీ భూమి యావత్తు. **ఉత్తరం:** పొరుగు వారి భూమి, **తూర్పు:** 33" వెడల్పు రోడ్, **దక్షిణం:** ప్లాట్ నం.269, **పడమర:** ప్లాట్ నం.270

స్థిరాస్తి వివరణ: (డాక్యుమెంట్ నం.1432/13 తేది: 05.02.2013చే కవర్ చేయబడింది)

ఆస్తి షెడ్యూలు (2): శ్రీ సింగిరికొండ కృష్ణయ్య తండ్రి స్వర్గీయ S. శ్రీరాములు పేరున రంగారెడ్డి జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్–జిల్లా ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా, రామదాస్‌పల్లి గ్రామ పంచాయతీ క్రింద, ఇబ్రహీంపట్నం రెవెన్యూ మండలం, చింతపల్లి గూడ గ్రామం వద్ద గల సర్వే నం.9లో 263.11 చమీలకు సమానమైన 314.69 చ.గజాల విస్తీర్ణం, ప్లాట్ నం.270 గల ప్లాట్ నం.271 గల భూమి యావత్తు సరిహద్దులు: **ఉత్తరం:** పొరుగు వారి భూమి, **తూర్పు:** ప్లాట్ నం.లు 269/A & 269, **దక్షిణం:** ప్లాట్ నం.271, **పడమర:** 33" వెడల్పు రోడ్.

ఈ ప్రకటన తేదీ నుండి **60 రోజులలోగా** SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ ప్రకటనను అనుసరించి పైన తెలిపిన విధంగా భవిష్యత్ వడ్డీ + అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో పైన తెలిపిన బకాయి మొత్తం మీరు తిరిగి చెల్లించుటలో విఫలమైనచో SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్ (4) క్రింద మరియు సదరు చట్టంలోని ఇతర వర్తించు ప్రొవిజన్ల క్రింద వివరించిన అన్ని లేదా ఏవైనా హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది. చట్టంలోని ఏవైనా ఇతర ప్రొవిజన్ల క్రింద అవసరమని భావించిన విధంగా, అట్టి ఇతర చర్యలు లేదా చట్టబద్ధ ప్రొసీడింగ్స్ చేపట్టుటకు బ్యాంక్ హక్కుకి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంటుంది.

ప్రదేశం : నల్గొండ | సం/- అధీకృత అధికారి,
తేది: 15.07.2017 | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
టౌన్ శాఖ, చిట్యాల - 508 114
టెలిఫోన్ : 08682-242368, ఫ్యాక్స్ : 08682-242125

డిమాండ్ ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం,2002లోని సెక్షన్ 13(2) క్రింద

మీ అభ్యర్థన మేరకు బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ వివిధ ఆస్తులపై ఆర్థిక సహాయ రూపంలో కాలానుగతంగా **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిట్యాల టౌన్ శాఖ** దిగువ తెలిపిన వివిధ రుణసౌకర్యాలను మంజూరు చేసింది. బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయడం ద్వారా మీచే తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ తెల్పబడినవి. బ్యాంకుకు బకాయివున్న రుణాలు చెల్లించడంలో మీరు విఫలమైనందున, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన మార్గదర్శక సూత్రాల ప్రకారం మీ ఖాతాలు నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించబడినవి. బ్యాంకుకు బకాయివున్న రుణాలు చెల్లించమని మిమ్మల్ని కోరుతూ రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీకు పంపిన **డిమాండ్ నోటీసులు** పోస్టల్ శాఖచే తిప్పిపంపబడినందున, ఈ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత పేరు:	
M/s. సత్యనారాయణ & కంపెనీ, ప్లాట్ నం.1242 ఇం.నం.20, పాపిరెడ్డి కాలనీ, చంద్రనగర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్–500 019	శ్రీ గోవారెడ్డి జగన్ మోహన్ రెడ్డి (భాగస్వామి) తండ్రి నాగిరెడ్డి, ప్లాట్ నం.1242, ఇం.నం.20, పాపిరెడ్డి కాలనీ, చంద్రనగర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్–500019
శ్రీ పోకల అశోక్ (భాగస్వామి) తండ్రి పి.ఆంధ్రయ్య, ప్లాట్ నం.1242, ఇం. నం.20, పాపిరెడ్డి కాలనీ, చంద్రనగర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్–500019	శ్రీ పోకల అశోక్ (భాగస్వామి) తండ్రి పి. ఆంధ్రయ్య, ఇం.నం.8–202, ఆంధ్రాబ్యాంక్, సమీపాన, ఇందిరానగర్ కాలనీ, చిట్యాల–508114

హామీదారు: శ్రీపల్లి రాజేందర్ తండ్రి యాదయ్య, ఇం.నం.20–1242, పాపిరెడ్డి కాలనీ, చంద్రానగర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్–500019

బకాయి మొత్తం: రూ.4,77,075/- + నెలవారీ విధానంలో 15.07.2017 నుండి వర్తింపుతో భవిష్యత్ వడ్డీ మరియు దానిపై ఖర్చులు.

స్థిరాస్తి వివరణ: (డాక్యుమెంట్ నం.7812/2006, తేది: 23.09.2006 ద్వారా కవర్ చేయబడింది)

ఆస్తిషెడ్యూల్ : శ్రీ పోకల అశోక్ తండ్రి ఆంధ్రయ్య పేరున గల నల్గొండ జిల్లా, చిట్యాల గ్రామం మరియు మండలం, ఇందిరానగర్ వద్ద గల 188.75 చ.మీలకు సమానమైన 225.75 చ.గజాల ప్లాన్ ప్రకారం మొత్తం ఏరియా, గ్రామ పంచాయతీ ఇం.నం.8–202 గల ఇల్లు యావత్తు. **ఉత్తరం:** 10' అంతర్గత దోవ, **తూర్పు:** దేశపాక ఇస్తారి ఇంటి తర్వాత 3' జాయింట్ లేన్, **దక్షిణం:** 9' అంతర్గత దోవ, **పడమర:** 14' అంతర్గత దోవ

ఈ ప్రకటన తేదీ నుండి **60 రోజులలోగా** SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ ప్రకటనను అనుసరించి పైన తెలిపిన విధంగా భవిష్యత్ వడ్డీ + అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో పైన తెలిపిన బకాయి మొత్తం మీరు తిరిగి చెల్లించుటలో విఫలమైనచో SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్ (4) క్రింద మరియు సదరు చట్టంలోని ఇతర వర్తించు ప్రొవిజన్ల క్రింద వివరించిన అన్ని లేదా ఏవైనా హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది. చట్టంలోని ఏవైనా ఇతర ప్రొవిజన్ల క్రింద అవసరమని భావించిన విధంగా, అట్టి ఇతర చర్యలు లేదా చట్టబద్ధ ప్రొసీడింగ్స్ చేపట్టుటకు బ్యాంక్ హక్కుకి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంటుంది.

ప్రదేశం : నల్గొండ | సం/- అధీకృత అధికారి,
తేది: 15.07.2017 | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గొర్రెల యూనిట్ల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

యాదాద్రి టౌన్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గొర్రెల యూనిట్ల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బూడిద స్వామి కోరారు. పట్టణ పరిధిలోని గుండ్లపల్లిలో ఆరుగురు లబ్ధిదారులకు శుక్రవారం గొర్రెల యూనిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం గొల్ల కుర్మల అభివృద్ధికి సబ్సిడీ ద్వారా గొర్రెలను పంపిణీ చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గొర్ల కాపర్ల సంఘం అధ్యక్షుడు నేరాజీ లక్ష్మయ్య, పెరబోయిన కిష్టయ్య, ముఖ్కర్ల నర్సింహ, దండబోయిన వీరస్వామి, పెంటయ్య, బండ రామస్వామి, సత్యనారాయణ, రాజు, శ్రీశైలం, శ్రీను, అయిలయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కరెంట్.. కష్టాలు..

● నియోజకవర్గవ్యాప్తంగా తప్పని ఇబ్బందులు ● తుప్పుపట్టి ప్రమాదకరంగా ఇనుప స్తంభాలు, ● కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లు ● చేతికందే ఎత్తులో లూప్‌లైన్లు ● పట్టించుకోని అధికారులు


రాజాపేట : బొందుగులలో కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్)


ఆలేరు : ప్రమాదకరంగా రోడ్డు పక్కనున్న ట్రాన్స్‌ఫార్మర్

రాజాపేట : మండలంలోని రాజాపేట, రఘునాథ్‌పూర్, బేగంపేట గ్రామాల్లో తప్పుపట్టిన ఇనుప స్తంభాలు మార్చకపోవడంతో ఇబ్బందులు తప్పట్లేదు. రఘునాథ్‌పూర్, నెమిల, కాల్వపల్లి, బొందుగుల, బూరుగుపల్లి గ్రామాల్లో వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. కొన్నిచోట్ల కర్ర కట్టి స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు ఆన్ ఆఫ్ హెవీ స్విచ్‌లు లేకపోవడంతో చిన్న సమస్య వచ్చినా సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరాను నిలిపేయాల్సి వస్తోంది. దీంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అదేవిధంగా మండలంలో 1963లో విద్యుత్‌లైన్ వేయగా అప్పుడు వేసిన వైర్లను మార్చకపోవడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. నర్సాపూర్ గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని రైతులు ఇటీవల రాస్తారోకో నిర్వహించారు. మండలంలోని రఘునాథ్‌పూర్, బొందుగుల్ల గ్రామాల్లో కంచెలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారుతున్నాయి. జాల గ్రామంలో విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి చెందింది. కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు ఏర్పాటు చేయాలని, లూప్‌లైన్లు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బొమ్మలరామారంలో..

మండల కేంద్రంతో పాటు రామలింగంపల్లి, నాగినేనిపల్లి, చీకటిమామిడి, మర్యాల గ్రామంతో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నా యి. ఈ గ్రామాల్లో రోడ్డు పక్కన పాఠశాల ప్రహరీ గోడ, గ్రామంలోని నిత్య కూడళ్ల వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు ప్రమాదం జరుగకుండా ఉండేందుకు అధికారులు ఎలాంటి రక్షణ వలయాలు నిర్మించలేదు. మల్యాల, మైసిరెడ్డిపల్లి, హాజీపూర్, పర్వతాపూర్ గ్రామాల్లో ఇనుప స్థంభాలు ప్రమాదకరంగా మారాయి. ఏపాటి చిన్న వర్షం కురిసినా ఇనుప స్థంబాల వద్ద విద్యుత్ సరఫరా అయ్యే అవకాశముందని స్తంభాలు మార్చాలని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని ఆయా గ్రామస్తులు తెలుపుతున్నారు. అధికారుల నిరక్ష్యంతో వ్యవసాయ భావుల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లతో పాడి గేదెలు మృతిచెందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

ఆలేరులో...


మండలంలోని కొల్లూరు, గొలనుకొండ, శ్రీనివాసాపురం, శారాజీపేట తదితర గ్రామాల్లో ఏళ్ల క్రితం పాతిన విద్యుత్ ఇనుప స్తంభాలు కింది భాగాన తుప్పుపట్టి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని పలుమార్లు చేసిన విజ్ఞప్తులతో స్పందించిన అధికారులు కొన్ని గ్రామాలకు మాత్రమే సిమెంట్ స్తంభాలు సరఫరా చేసి పాతడం మరిచారు. కొన్నిచోట్ల పాతిన స్తంభాలకు విద్యుత్ తీగలు ఏర్పాటు చేపట్టలేదని వివరించారు.

తుర్కపల్లిలో

మండలంలోని దత్తాయపల్లి, వెంకటాపూర్, మాదాపూర్ తదితర గ్రామాల్లో ఇనుప స్థంబాలు తుప్పు పట్టి ప్రమాదకరంగా మారాయి. అంతే కాకుండా ఈ స్థంబాలు షాట్ సర్క్యూట్ అవుతున్నాయని గ్రామాస్తులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడంతో ఏ ప్రమాదం ఎప్పుడు సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ఎస్సీకాలనీ సమీపంలో విద్యుత్ తీగలు చెట్లను ఆనుకొని ఉన్న ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండ ల కేంద్రంలో పాటు పలు గ్రామాల్లో నూతనంగా ఏర్పడ్డ కాలనీల్లో విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయకపోవడంతో ఎక్కడ కరెంట్ ఉంటే అక్కడ నుంచి కట్టెల సహాయంతో ఇండ్లలోకి కరెంట్ తీగలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమస్యలను పరిష్కరించడంలో ట్రాన్స్‌రో అధికారులు పట్టించుకోవడం లేదని పలు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆత్మకూర్(ఎం)లో..

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. మురికి కాల్వ పక్కనే ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ గద్దె పూర్తిగా ఒకవైపు కుంగిపోయింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ కూలిపోయే ప్రమాదం ఉందని, అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా స్పందించడం లేదని పలువురు తెలిపారు. మండల పరిషత్ సమావేశంలో ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని కొరటికల్ గ్రామంలో ఓ రైతు పొలంలో విద్యుత్ స్తంభాలకు బదులుగా కర్రలనే స్తంభాలుగా వినియోగిస్తున్నారు. కాప్రాయంపల్లిలో మరో రైతు పొలంలో వైర్లు కిందుగా వేలాడుతున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపించారు.


ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

తల్లిపాలు శ్రేయస్కరం

ఆలేరు : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని కొలనుపాక గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గ్రామంలోని 5అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన కిశోర బాలురు, బాలికలు, గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టగానే తల్లి ముర్రుపాలు పట్టించాలని కోరారు. తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అరుణ, బాలమణి, రమ పాల్గొన్నారు.

రాజాపేట : తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి శుక్రవారం ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఊట్కూరి భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ కృష్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, భారతి, చంద్రకళ, పార్వతి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పాస్‌బుక్‌ల పంపిణీ

రాజాపేట : రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నట్లు తహసీల్దార్ రాంమ్మూర్తి తెలిపారు. మండలంలోని బొందుగుల్ల గ్రామంలో లబ్ధిదారులకు శుక్రవారం ఫౌతీ, పట్టా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 51మందికి ఫౌతీ అమలు చేయడంతో పాటు, పహానీ రెవెన్యూ రికార్డుల తప్పు ఒప్పులను సరి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధిఎల్లయ్య, ఎంపీటీసీ అనునోద్దీన్, వీఆర్వోలు నర్సింహులు, రామచంద్రం, రైతులు స్వామి, రవి, పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలి

బొమ్మలరామారం : కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రాకెల శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలైనా ఇప్పటివరకు రైతులకు ఎలాంటి రుణాలు అందించలేదన్నారు.


ఆత్మకూరు(ఎం)లో వాయినాలు ఇస్తున్న మహిళ

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజలు

ఆలేరు : పట్టణంలోని సంతోషీమాత, శ్రీకనకదుర్గ దేవి ఆలయాల్లో శుక్రవారం నిర్వహించిన పూజలకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వరలక్ష్మీ వ్రత పూజలతో పాటు అమ్మవార్లకు కుంకుమార్చనలు చేసి విష్ణులలిత సహస్రపారాయణాలు జపించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు చీరలు సమర్పించి ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. పసుపు మాంగల్యాన్ని కాపాడాలని తమ కుటుంబానికి అష్ట ఐశ్వరాల్యతో ప్రసాదించమని దేవతామూర్తులను ప్రార్థించారు. దుర్గామాత, సంతోషిమాత ఆలయాలతో పాటు శివాలయాలు, సాయిబాబా ఆలయాల్లో సైతం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానాలు చేశారు.

బొమ్మలరామారం : శ్రావణ శుక్రవారం సందర్భంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల మహిళలు ఆయా గ్రామాల్లో గల ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. చీకటిమామిడి గ్రామ సమీపంలో గల తిరుమలనాథ స్వామి ఆలయం, పర్వతాపూర్ గ్రామ శివారులో గల శ్రీ సాయిబాబా ఆలయంలో మహిళలు సామూహికం గా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో పలు గ్రామాల మహిళా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

రాజాపేట : మండలంలోని బొందుగుల, రాజాపేట, బేగంపేట, రఘునాథపూర్, సోమవారం, చల్లూరు, పాముకుంట తదితర గ్రామాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వ్రతాలను నిర్వహించి పసుపు కుంకుమలను తోటి మహిళలకు వాయనాలుగా అందించారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో మహిళలు భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు. మరికొందరు మహిళలు వరలక్ష్మీవ్రతాలు చేసుకున్నారు. తమ సౌభాగ్యం కోసం మహిళలు వరలక్ష్మీ వ్రతం చేస్తారని సాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి తెలిపారు. కనకదుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలకు వాయినాలు అందించారు. కార్యక్రమంలో శ్రీల త, నిర్మల, లక్ష్మి, సంతోష, రోహిణి పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయం సేకరించాకే గందమళ్లలో అడుగుపెట్టాలి

తుర్కపల్లి : గందమళ్ల రిజర్వాయర్‌కు సంబంధించి ప్రజాభిప్రాయం సేకరించాకే గ్రామంలో అధికారులు అడుగు పెట్టాలని ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వివిధ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడారు. ఇన్నాళ్లు తనకు భూమి ఉండి ఈ భూమిపైన కుటుంబం బతుకుతుందనే ధైర్యం భరోసా రైతుల్లో ఉండే దని, పిల్లలను చదివించుకుంటామనే ధైర్యం, విశ్వాసం ఆ కుటుంబాలకు ఉండేదన్నారు. ఇప్పుడు అవిశ్వాసాన్ని, ధైర్యాన్ని కోల్పోతున్నారన్నారు. ఆ ధైర్యాన్ని ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే గ్రామాన్ని సందర్శించి ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ రాష్ట్ర కన్వీనర్ కల్లూరి రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా జరుగుతున్న బలవంతపు భూ సేకరణను ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామస్తులతో గ్రామ సభ నిర్వహించి వారి అభిప్రాయాలను ప్రభుత్వం తీసుకోవాలన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మంగ నర్సింహులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సత్యనారాయణ, సీపీఎం మండల కార్యదర్శి కొక్కొండ లింగయ్య, ఎంపీటీసీ రాజయ్య, నాయకులు సిలివేరు దుర్గయ్య, రాములు, కానుగంటి శ్రీనివాస్, వెంకటస్వామి, గోవర్ధన్, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ28, సొరకాయ30, టమాట40, చిక్కుడు46, క్యాప్సికం46, మిర్చి(సన్న)48, మిర్చి(దొడ్డు)35, క్యారెట్48, క్యాబేజీ24, బెండ24, దొండ30, పొట్లకాయ30, చామగడ్డ30, బీర36, కాకర36, ఆలుగడ్డ16, వంకాయ24, బీట్‌రూట్25, గోకర30, బీన్స్40, ఉల్లిగడ్డలు తెల్లవి-18, ఎర్రవి-18.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట
లక్ష్మి - నక్షత్రం

పాయింట్ల విధానాన్ని రద్దు చేయాలి : ఏఐటీయూసీ

భువనగిరి టౌన్ : ట్రాఫిక్ నియంత్రణ పేరిట అమల్లోకి తెచ్చిన పాయిట్ల విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వెంకటేశం అన్నారు. భువనగిరిలో శుక్రవారం నిర్వహించిన ఆటో కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాయింట్ల విధానంతో పలువురు ఆటో కార్మికులు ఉపాధి కొల్పోతారన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు భాస్కర్, రాములు, ఇమ్రాన్, పాల్గొన్నారు.

సకలం.. సమస్యలే..

● నియోజకవర్గవ్యాప్తంగా విద్యుత్ వెతలు ● భయాందోళనకు గురవుతున్న ప్రజలు



బీబీనగర్ : ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు



బీబీనగర్ : జమీలాపేటగ్రారమంలో విరిగిన విద్యుత్ స్తంభం

భువనగిరి టౌన్ : హెచ్‌టీ లైన్ పట్టణవాసులను బెంబేలెత్తిస్తోంది. పట్టణంలోని అర్బన్‌కాలనీ, బంజారా హిల్స్, తారకరామానగర్, ప్రగతినగర్, పహాడీనగర్ తదితర ప్రాంతాల్లో జనావాసాల పైనుంచే వెళ్తున్న ఈ లైన్‌తో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో భవనం మొదటి అంతస్థుపై నిలబడితే వైర్లు తగిలే పరిస్థితి ఉంది. జనావాసాల మధ్య ఉన్న హెచ్‌టి లైన్ తరలింపునకు మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి హయాంలో ప్రయత్నాలు జరిగినా ఆయన అకాల మరణంతో ప్రతిపాదనల దశలోనే నిలిచిపోయాయి. అయితే హెచ్‌టి లైన్ కారణంగా ఇప్పటి వరకు పదుల సంఖ్యలో ప్రమాదాలు జరగ్గా ఇద్దరు మృత్యువాత పడ్డారు. తాజాగా తారకరామానగర్‌లో హెచ్‌టీ లైన్ తెగి ఎల్‌టీ లైన్‌మీద పడడంతో బస్తీ అంతటా విద్యుదాఘాతం ప్రవహించింది. ఫలితంగా రెండు పెంపుడు జంతువులు మృత్యువాత పడగా పెద్ద సంఖ్యలో టీవీలు, ఫ్యాన్లు, లైట్లు దగ్ధమయ్యాయి. అదేవిధంగా పట్టణంలోని పోచమ్మవాడ,హన్మాన్‌వాడ, పెద్దవాడ, కుమ్మరివాడ తదితర బస్తీల్లో ప్రమాదకర స్థితిలో విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

బీబీనగర్‌లో..

బీబీనగర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో అస్తవ్యస్తంగా వేసిన విద్యుత్ లైన్లతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పట్టణంలోని సబ్ స్టేషన్ ఆవరణలో నివాస ప్రాంతాల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్లు చిందరవందరగా కనిపిస్తున్నాయి. గాలి దుమారం వచ్చినప్పుడల్లా ఒకదానికొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ సంభవించి లైన్లు తెగిపోవడం, హైఓల్టేజీ విద్యుత్ సరఫరా జరిగి గృహోపకరణాలు తగలబడిపోయి ప్రజలకు ఆస్తినష్టం కలిగిస్తున్నాయి. పోచంపల్లి రోడ్డులో రాఘవేంద్ర హోటల్ నుంచి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ప్రకృతి చికిత్సాలయం వరకు గల అంతర్గత రోడ్డు మధ్య నుంచి హైఓల్టేజీ విద్యుత్ లైన్లు వేయడం వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బంది కరంగా మారింది. అనేక ప్రాంతాల్లో ఇళ్లపై 11కేవీ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడం వల్ల ఇప్పటికే అనేక మంది ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకోగా మరికొందరు గాయాల పాలయ్యారు. మండలంలోని జమీలాపేట గ్రామ ప్రధాన కూడలిలో ఎప్పుడో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం అడుగు భాగం పూర్తిగా విరిగి తీగల సపోర్టుతో ఉంది. స్తంభం ఎప్పుడు కూలి ఏ అపాయానికి దారి తీస్తుందోనని గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇదే గ్రామంలోని జియాపల్లికి వెళ్లే ప్రధాన రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాల వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారడమే గాక ప్రమాదాలకు కారణమవుతున్నాయి. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న పాపానపోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అంతేగాక గూడూరు, కొండమడుగు, అన్నంపట్ల, చిన్నరావులపల్లి, బ్రాహ్మణపల్లి, గుర్రాలదండి గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామాల్లో జంపల్లి, ముగ్దుంపల్లి గ్రామాల్లో అస్తవ్యస్త విద్యుత్ లైన్లు మనిషి ఎత్తులో వేలాడుతున్న కరెంటు తీగలు ప్రమాదాన్ని పొంచి హెచ్చరిస్తున్నాయి. మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి రోడ్డులో భారత్‌గ్యాస్ కార్యాలయ సమీపంలో ఒకేవైపు నుంచి నాలుగైదు విద్యుత్ వైర్లు వేయడంతో హైటెన్షన్ వైర్లు తెగి వాటి కింద ఉన్న 11కేవీ విద్యుత్ లైన్లపై పడడంతో హైఓల్టేజీ విద్యుత్ సరఫరా జరిగి గృహాల్లోని విలువైన విద్యుత్ ఉపయోగ పరికరాలు కాలిపోయి. ప్రజలకు లక్షల్లో ఆస్థి నష్టాన్ని కలిగిస్తున్నాయి. గడిచిన రెండు నెలల్లో రెండు సార్లు హైటెన్షన్ విద్యుత్ వైరు తెగిపడి గృహ సరఫరా విద్యుత్ లైన్‌పై పడడంతో టీవీలు, ఫ్రిజ్జులు, ఇతరాత్ర విద్యుత్ ఆధారిత వస్తువులు పూర్తిగా కాలిపోయి అపార నష్టం కలిగించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను సరి చేసి నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బీబీనగర్ : తీగల సపోర్టుతో వేలాడుతున్న విద్యుత్ స్తంభం



భువనగిరి : కమ్మగూడెంలో కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లు



కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్

భువనగిరి రూరల్ : మండలంలోని వీరవెల్లి, కమ్మగూడెం గ్రామ శివారులో వ్యవసాయ పొలాల వద్ద మూడు, నాలుగు సిమెంటు రింగులను ఒకదానిపై ఒకటి అమర్చి వాటిపై సిమెంటు బిళ్లను ఏర్పాటు చేసి ట్రాన్స్‌ఫార్మర్ అమర్చారు. కాగా పశువులు, వాహనాలు వాటికి తాకితే పెనుప్రమాదం జరిగే అవకాశం ఉంది. మరోచోట చెట్లపొదల్లో ఉండడం, అదే విధంగా పంట పొలాల్లో కిందికి వేలాడుతూ విద్యుత్ తీగలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

గ్రామాల అభివృద్ధిని అడ్డుకోవద్దు

భువనగిరి రూరల్ : ప్రభుత్వ, సొంత నిధులు వెచ్చించి గ్రామాలాభివృద్ధికి పాటు పడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై చేస్తున్న రాజకీయ విమర్శలను జిట్టా బాలకృష్ణారెడ్డి మానుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు సూచించారు. మండలంలోని వీరవెల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏసీడీపీ నిధులు, సొంత డబ్బులతో గ్రామంలో సీసీ రోడ్లు, బోరు మోటార్ ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తున్న ఎమ్మెల్యేపై ఆరోపణలు తగవన్నారు. సమావేశంలో ఎంపీటీసీ చింతల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ రేగు వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ కంచి మల్లయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బారు బీరుమల్లయ్య, చిందం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

భువనగిరి కలెక్టరేట్ : జిల్లా కేంద్రమైన భువనగిరిలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు శుక్రవారం కలెక్టర్ అనితారామచంద్రన్‌కు వినతిపత్రం అందించారు. అనేక ప్రైవేట్ కళాశాలలు ఉన్నా ప్రత్యేకంగా మహిళా కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థినులు ఇబ్బందులకు గురవుతున్నందున ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

కొనసాగుతున్న ఎస్‌పీఎం కార్మికుల సమ్మె

భువనగిరి టౌన్ : ఉద్యోగ భద్రత కోసం ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేరింగ్ ఎస్‌పీఎం కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతున్నది. వరుసగా 4వ రోజు శుక్రవారం విధులు బహిష్కరించి ఎస్ఈ కార్యాలయ ఆవరణలో ధర్నా చేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎర్ర వెంకట్‌రెడ్డి, సుక్క మల్లేశ్, ఎం.మల్లేష్, బి.వెంకటేశ్, కె.అంజయ్య, కె.రమేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా



ధర్నాలో పాల్గొన్న జర్నలిస్టులు

భువనగిరి కలెక్టరేట్ : హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం కవరేజ్ కోసం వెళ్లిన జర్నలిస్టులపై పోలీసుల దాడిని నిరసిస్తూ టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి దాడులకు పాల్పడడం అమానుషమన్నారు. దాడికి పాల్పడిన పోలీసు అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్‌లో జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరిగితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ అనితారామచంద్రన్‌కు అందించారు. వినతిపత్రం అందించిన వారిలో జర్నలిస్టులు జీవీ.శ్రీనివాస్, గుజ్జుల కృష్ణారెడ్డి,తాళ్ల భాస్కర్, డి దయాకర్, కె వివేకానంద, ఏబీఎన్ శ్రీధర్, సురేశ్ రెడ్డి, జూకంటి ప్రవీణ్ కుమార్, మల్లేశం, చెన్నయ్య, రామకృష్ణ, గోపాల్, ఉమామహేశ్వర్, జహంగీర్, రాజు, జలంధర్ తదితరులు పాల్గొన్నారు. కాగా జర్నలిస్టుల ధర్నాకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ సంఘీభావం తెలిపారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి : సాయిబాబా



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

భువనగిరి టౌన్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలను ప్రజలందరూ ప్రతిఘటించాల ని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా అన్నా రు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన సంఘం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకే పన్ను, ఒకే విధానం పేరిట జీఎస్టీని అమల్లోకి తెచ్చిన కేంద్రం ఒకే రకమైన వేతన చట్టాన్ని ఎందుకు అమలులోకి తేవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తోందన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.సుధాభాస్కర్ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 5-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ
ఇండేన్ జూలై30 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 14, సొరకాయ8, టమాట48, చిక్కుడు40, క్యాప్సికం36, గోకరకాయ32, మిర్చి (లావు)65, మిర్చి (సన్న)46, క్యారెట్50, క్యాబేజీ10, బీన్నీస్40, బెండకాయ30, దొండకాయ24, పొట్లకాయ20, చామగడ్డ28, కాకరకాయ30, బీరకాయ28, ఆలుగడ్డ14, ఉల్లిగడ్డ14, కీర16, ఉల్లిపొరక14, వంకాయ22.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి
ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి - దర్శకుడు
కేజేఆర్- గౌతమ్‌నంద

కేసీఆర్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

● ఎంపీ డాక్టర్ బూరనర్సయ్యగౌడ్


శ్మశానవాటికలో స్నానపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీ బూర

భూదాన్‌పోచంపల్లి : సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని భువనగిరి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీ ఎస్సీ శ్మశానవాటిక స్నానపుగదుల నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా బడ్జెట్‌లో ఎక్కువ నిధులను సంక్షేమ రంగానికి కేటాయించి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ప్రపంచంలో అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటని, దాని ఘనత సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వానిదేనని అన్నారు. కులవృత్తులకు పూర్వ వైభవం తేవడానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద ఈ మండలంలో కోటిన్నర నిధులతో సీసీ రోడ్లు, మంత్రి నిధుల నుంచి మరో రూ.2కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో వృత్తి నైపుణ్యాలు పెంపొందించే కోర్సుల విస్తరణకు ప్రభుత్వం రూ.10కోట్లు మంజూరు చేసిందన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి ఈ మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. దళితుల అభ్యున్నతికి సీఎం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ సార సరస్వతీబాలయ్యగౌడ్, జడ్పీటీసీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మం డల కమిటీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, నాయకులు కోట మల్లారెడ్డి, కందాడి భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు పెద్దల రజిత, కర్నాటి రవీందర్, గడ్డం అండాలు తదితరులు పాల్గొన్నారు.

రహదారులే అభివృద్ధికి రాచమార్గాలు

చౌటుప్పల్ రూరల్ : రహదారులే అభివృద్ధికి రాచమార్గాలని ఎంపీ బూర నర్సయ్యగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ఎస్.లింగోటం నుంచి వలిగొండ మండలం నాగారం వరకు రూ. 13కోట్ల సీఆర్‌ఎఫ్ నిధులతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే జాతీయ రహదారుల నిర్మాణం, రోడ్ల నిర్మాణాల్లో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. వలిగొండ, మహబూబాబాద్ మీదుగా ఖమ్మంకు ఫోర్‌లేన్ రోడ్డు నిర్మాణం త్వరలో చేపట్టనున్నామని తెలిపారు. ఒక వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని కొనియాడారు. నాడు కరెంటు కోసం రైతులు పోరాడితే నేడు కరెంటు వద్దని పోరాడుతుండడం విద్యుత్ రంగ అభివృద్ధికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ గల్లీ రాజకీయాలకు దిగజారిపోయిందని దుయ్యబట్టారు. టీఆర్‌ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రతిపక్షాల కుట్రలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు పెద్దిటి బుచ్చిరెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్‌గౌడ్, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ మారగోని జంగాలుగౌడ్, ఎంపీటీసీ పిట్టల శంకరమ్మ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు దయాకరచారి, మల్లేష్‌గౌడ్, నాయకులు అంజయ్యగౌడ్, భూపాల్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మొక్కనాటి నీరు పోస్తున్న ఎంపీ బూర

మొక్కల సంరక్షణ సామాజిక బాధ్యత

భూదాన్‌పోచంపల్లి : భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని భువనగిరి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ సూచించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్లే జిల్లాలో అటవీ సంపద గణనీయంగా తగ్గిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సార సరస్వతి, జడ్పీటీసీ మాడ్గుల ప్రబాకర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, నాయకులు కోట మల్లారెడ్డి, కందాడి భూపాల్‌రెడ్డి, డి.చంద్రం, గుండు మధు, తంతరపల్లి వెంకటేష్, ఎంపీటీసీలు రజిత, కర్నాటి రవీందర్, ఆండాలు పాల్గొన్నారు.


వాహనల నుంచి గోవులను దించుతున్న ఎమ్మెల్యే రాజాసింగ్

భువనగిరిలో ఎమ్మెల్యే రాజాసింగ్ హల్‌చల్

భువనగిరి టౌన్ : హైదరాబాద్ గోశామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ శుక్రవారం రాత్రి భువనగిరిలో హల్‌చల్ చేశారు. అక్రమంగా రెండు వాహనాల్లో తరలిస్తున్న పశువులను గోరక్షకులు జనగాం జిల్లాలో పట్టుకొని అక్కడి పోలీసులకు అప్పగించారు కేసు నమోదుకు పోలీసులు నిరాకరిస్తున్నారని సమాచారం అందుకున్న ఎమ్మెల్యే హైదరాబాద్ నుంచి ఫోన్‌లో పోలీసులతో మాట్లాడుతూనే జనగాంకు బయలుదేరారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే భువనగిరి బైపాస్ రోడ్డులోని వివేరా హోటల్ సమీపంలోకి రాగానే జనగాంలో పట్టుకున్న పశువుల వాహనాలతో పోలీసులు ఎదురొచ్చారు. అదే సమయంలో మరో వాహనంలో పశువులను తరలించడాన్ని గమణించిన ఎమ్మెల్యే స్వయంగా ఆ వాహనాన్ని వెంటాడి పట్టుకున్నారు అనంతరం పట్టణ శివారులోని మునిసిపల్ మాజీ చైర్మన్ పెంట నర్సింహ వ్యవసాయ క్షేత్రంలో రెండెకరాల విస్తీర్ణంలో ఉన్న శ్రీ కృష్ణ గోశాలకు మూడు వాహనాల్లో ఉన్న పశువులను ఎమ్మెల్యే స్వయంగా తీసుకెళ్లారు. ఎమ్మెల్యే రాకను తెలుసుకున్న గోరక్షకులు వందల సంఖ్యలో గోశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపరిరక్షణ కోసం చావడానికైనా.. చంపడానికైనా సిద్దమన్నారు. ప్రధాని మోదీ పిలుపు మేరకే గోరక్షకులు శాంతి యుతంగా వ్యవరిస్తున్నారని, గోరక్షణపై సుప్రీంకోర్టు రూలింగ్‌ను బక్రీద్, వినాయకచవితి నాటికి సీఎం అమలు చేయకుంటే గోరక్షకులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడానికి వెనుకాడరని అన్నారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రత పూజలు

భువనగిరి టౌన్ : పట్టణంలో శ్రావణ వరలక్ష్మీ వ్రత పూజలను శుక్రవారం మహిళలు వైభవంగా నిర్వహించారు. సామూహిక కుంకుమార్చనలు చేశారు. పలువురు తమ ఇళ్లలోనే పూజలు, వ్ర తాలు చేసి అమ్మవారికి పలు రకాల నైవేద్యాలు సమర్పించా రు. పూజల అనంతరం పరస్పరం వాయునాలు ఇచ్చి పు చ్చుకున్నారు. స్థానిక శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరాలయం ఆవరణలోని భువనేశ్వరీ దేవీ ఆలయంలో వరలక్ష్మీ వ్రత పూజలను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారు లక్ష్మీదేవీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. రూ.లక్ష విలు వ చేసే రూ.500, 2వేల నోట్లతో అమ్మవారిని అలంకరించారు. వరలక్ష్మీ వ్రత పూజల విశిష్టతను ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కాకుమాను సూర్యనారాయణమూర్తి వివరించారు. జేసీ రవినాయక్ కుటుంబసభ్యులతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ, సభ్యులు పాలకుర్తి వేణుమాధవ్, సుజాత, మణికుమార్‌గౌడ్, కిషన్, వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్త పాల్గొన్నారు.

శాకాంబరి అలంకరణలో కన్యకాపరమేశ్వరీ..

వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని కూరగాయలతో అలంకరించారు. శాకాంబరి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణాన్ని సైతం పలు రకాల కూరగాయలతో అలంకరించారు. సామూహికంగా వరలక్ష్మీ వ్రత పూజలను, కుంకుమార్చనలు ఆచరించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు చందాఈశ్వర్‌గుప్త, జిల్లా రమణ, మంచాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సంతోషీమాత ఆలయంలో నిర్వహించిన వరలక్ష్మీ పూజల్లో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. మురళీ కృష్ణ ఆలయంలో వరలక్ష్మీ పూజలను సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. శ్రీరామ భక్తభజన మండలి, అంజనాద్రినగర్, శ్రీ లక్ష్మీ నారాయణ, అయ్యప్ప స్వామి, సాయిబాబా తదితర ఆలయాల్లో వరలక్ష్మీ వ్రత పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్నదానం చేశారు. భజనలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


కన్యకాపరమేశ్వరీ ఆలయంలో వ్రత పూజల్లో పాల్గొన్న మహిళలు

అయుత శ్రీ మహావిష్ణు యాగంలో..

యాదాద్రి టౌన్ : శ్రావణ శుక్రవారం సందర్భంగా కొండ కింద పాత హైస్కూల్ మైదానంలో కేహెచ్‌ఎస్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయుత శ్రీ మహావిష్ణు యాగంలో వరలక్ష్మి వ్రత పూజలు వైభవంగా నిర్వహించారు. యాగశాలలో నిత్యవిధి పూజలు, మూల మంత్ర, వేద పఠనాలు కొనసాగాయి. అనంతరం అమ్మవారిని ఆరాధిస్తూ వరలక్ష్మీ వ్రత పూజలను పూజారులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయత్రం వేళ 1008 తామర పుష్పాలతో సహస్రనామార్చనలు చేశారు. పూజా పర్వాలను యాజ్ఞీకస్వామి రాజశేఖరశర్మ, అయ్యప్పశర్మ, రుత్వికులు నిర్వహించారు. యాగకర్త హరిహర నాథశర్మ, దేవస్థాన విశ్రాంత ప్రధానాచార్యులు రామానుజాచార్యులు, కెహెచ్‌ఎస్ సేవా ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.


యాదాద్రి టౌన్ : పట్టణంలోని లోటస్ టెంపుల్‌లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు సాంప్రదాయరీతిలో కొనసాగాయి. శైవాగమ శాస్త్ర పద్ధతిలో నిర్వహించిన వ్రత పూజల్లో సుమారు 100కు పైగా మహిళలు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. విశేష పూజా పర్వాల్లో లోటస్ టెంపుల్ అధ్యక్షుడు పులిగిల్ల బాలరాజుగుప్త, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

మినీ లోకం


కాల్ మీ డాడ్ అండ్ మామ్..డోంట్ యూజ్ టెలుగు

మంచి మాట

చదువతో పాటు పెద్దల పట్ల వినయంగా ఉండటం కూడా నేర్చుకోవాలి.


● నెహ్రూ

ఉత్తమ ఉపాధ్యాయులకు దరఖాస్తుల ఆహ్వానం

ఆంధ్రజ్యోతి, యాదాద్రి : సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భం గా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు ఉపాధ్యాయులు ఈ నెల7వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో రోహిణి కోరారు. 20ఏళ్ల సర్వీసు పూర్తిచేసిన ఉపాధ్యాయులు సంబంధిత ఎంఈ వో, ఉప విద్యాధికారి ద్వారా నిర్ణీత నమూనాలతో ఎంట్రీలను అందించాలని సూచించారు.


వినతిపత్రం అందిస్తున్న నిర్వాసితులు

బస్వాపురం ప్రాజెక్టు సామర్థ్యం తగ్గించాలి

భువనగిరి రూరల్ : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా బస్వాపురం రిజర్వాయర్ సామర్థ్యం పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ నిర్వాసితులు శుక్రవారం కలెక్టర్ అనితారామచంద్రన్‌కు వినతిపత్రం అందించారు. గతంలో 0.8టీఎంసీ సామ ర్థ్యం నిర్మాణానికి సుమారు 744ఎకరాల భూ సేకరణ చేపట్టి రైతుల కు ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదని, ప్రస్తుతం రీ డిజైన్ పే రుతో 11.39టీఎంసీల సామర్థ్యంతో సుమారు 7200ఎకరాల భూమి సేకరణకు చర్యలు చేపట్టడంతో 5గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు సామర్థ్యం పెం చితే ముందుగా భూములకు నష్టపరిహారం, ఇళ్లు కోల్పోయిన వాళ్లకి డబుల్ బెడ్‌రూం ఇళ్లు భువనగిరిలో నిర్మించి పునరావాసం కల్పించిన తర్వాతనే ప్రాజెక్టు పనులకు సంబంధించిన సర్వే చేపట్టాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో భూ నిర్వాసితులు వల్లందాసు పరమేష్‌కుమార్, గుండ్ల జగదీశ్వర్, రావుల శ్రీను, కొండల్, శ్రీను, బుచ్చాల నర్సింహ, శాంప్రసాద్ ఉన్నారు.

ఫ్లోరైడ్ పరిష్కారానికి గ్రహణం

● కలకత్తాకు తరలిన పరిశోధన కేంద్రం!

● ప్రభుత్వ ఆస్పత్రిలో కొరవడ్డ చికిత్సలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

ఫ్లోరైడ్ నియంత్రణకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. సాధించిన ఫ్లోరైడ్ పరిశోధనా కేంద్రం పాలకులు, అధికారుల అలసత్వం కారణంగా కలకత్తాకు తరలిపోయిందన్న వార్త స్థానిక బాధితులకు ఆశనిపాతంలా మారింది. అంతేగాక వారికి శస్త్ర చికిత్సలు, ఇతర సేవలు అందించేందుకు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వార్డు మూడేళ్లుగా చేయి పట్టి చూసేందుకే పరిమితం కావడంతో బాధితులు నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు. జిల్లా పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు ఫ్లోరోసిస్ బాధితులకు అండగా ఉంటుండగా, కేంద్ర, రాష్ట్ర నిధులు, విధులు ఉన్న సిబ్బంది మాత్రం అదో సాధారణ సమస్యగా భావిస్తుండటంతో జిల్లాను పట్టిన గ్రహణం వీడటం లేదు.

కలకత్తాకు తరలిన ఫ్లోరైడ్ పరిశోధన కేంద్రం

దేశంలోనే అత్యధిక ఫ్లోరైడ్ 14పీపీఎం నమోదవడం, వేలాది మంది బాధితులు ఉండటంతో ప్రపంచం చూపు జిల్లాపై పడింది. ప్రధానంగా మునుగోడు నియోజకవర్గంలో ఈ సమస్య అధికంగా ఉంది. గ్రామాలకు గ్రామాలే వదిలి వెళ్లాల్సిన పరిస్థితి. దీనిపై ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాలు, స్వచ్ఛంద సంస్థలు పోరాడగా ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు కృష్ణా జలాల పంపిణీ సాకారమైంది. దీంతో ఫ్లోరైడ్ సమస్య కొంత నియంత్రణలోకి వచ్చింది. అరకొరగా సరఫరా, ప్రభుత్వ పాఠశాలలకు సరఫరాలో విఫలమవడం వంటి కారణాలతో చిన్నారులు ఇంకా ఈ మహమ్మారి బారిన పడుతూనే ఉన్నారు. స్థానికంగా అత్యధిక సంఖ్యలో ఫ్లోరైడ్ బాధితులు ఉండటంతో దక్షిణ భారతదేశంలో ఒక పరిశోధన కేంద్రం ఉండాలన్న యోచనతో అప్పటి యూపీఏ ప్రభుత్వం చౌటుప్పల్ మండలం దండుమల్కాపూర్‌లో కేంద్రం ఏర్పాటుకు అనుమతులిచ్చింది. 2008లో 8 ఎకరాల విస్తీర్ణంలో ఫ్లోరైడ్ పరిశోధన కేంద్రం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూనే రూ.5కోట్ల నిధులు సైతం మంజూరు చేసింది. రూ.100 నుంచి మొదలై రూ.250 కోట్ల వరకు అంచెలంచెలుగా ఈ పరిశోధన కేంద్రంపై పెట్టుబడులు పెట్టాలని కేంద్రం నిర్ణయించి అనుమతులిచ్చింది. తదుపరి పనులు వేగవంతం చేసే బాధ్యతను ఎన్ఐఎన్‌కు అప్పగించింది. 11 రాష్ట్రాలకు కేంద్రంగా, 150 పడకల సామర్థ్యంతో, అధునాతన టెక్నాలజీతో, శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 40 కిలోమీటర్ల దూరంలో ఉండేలా దండుమల్కాపురం గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్టు తదుపరి పరిశీలనలో అలసత్వం, కాంగ్రెస్ హయాంలో యూపీఏ ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టును తామేందుకు కొనసాగించాలన్న బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాజకీయ ఆలోచనలు ఏదైతేనేం ఫ్లోరైడ్ పరిశోధన కేంద్రం కలకత్తాకు మార్చినట్లు తెలిసింది. మన కేంద్రాన్ని కలకత్తాలో ఇంటర్నేషనల్ ఫ్లోరైడ్ రీసెర్చ్ సెంటర్ పేరుతో అక్కడ స్థాపనకు అనుమతులు ఇవ్వగా పనులు సైతం ప్రారంభమైనట్లు సమాచారం. కలకత్తాలో ఆర్సెనిక్ వ్యాధి తీవ్రంగా ఉంది. ఇది ఫ్లోరైడ్ తరహాలోనే ఉంటుంది. గోర్లు ఊడిపోవడం, అది తీవ్రంగా మారి కుష్ఠు వ్యాధిని తలపిస్తోంది. 2014లో అసెంబ్లీ స్పీకర్‌గా ఉన్న నాదెండ్ల మనోహర్ ఎమ్మెల్యేలతో కలిసి మునుగోడు, దేవరకొండ ప్రాంతాల్లో పర్యటించారు. ఆ పర్యటన ఫలితంగానే అప్పటి కలెక్టర్ ముక్తేశ్వర్‌రావు వెనువెంటనే నివేదిక పంపడంతో మల్కాపురంలో ఫ్లోరైడ్ పరిశోధన కేంద్రానికి అనుమతి లభించింది. తాజాగా, ప్రాజెక్టు చేజారి పోయిందన్న వార్తలపై స్థానికుల్లో ఆగ్రహం, ఆందోళన వ్యక్తమవుతోంది.



నల్లగొండలో నిరుపయోగంగా ఉన్న ఫ్లోరోసిస్ బాధితుల కోసం ఏర్పాటుచేసిన వార్డు

ఫ్లోరైడ్ వార్డులో శస్త్ర చికిత్సలు కరువు

స్పీకర్ నాదెండ్ల మనోహర్ పర్యటన అనంతరం జిల్లా కేంద్రాస్పత్రిలో 10 పడకలతో ప్రత్యేకంగా ఫ్లోరైడ్ బాధితుల కోసం ఓ కేంద్రం ఏర్పాటు చేశారు. ఇక్కడ బాధితులకు శస్త్ర చికిత్సలు, ఫిజియోథెరపి వంటివి అందించాలని నిర్ణయించారు. 2014 నుంచి ఇప్పటి వరకు ఈ కేంద్రంలో ఒక్క శస్త్ర చికిత్స, ఫిజియోథెరపి సేవలు అందకపోవడం గమనార్హం. అడుగు తీసి అడుగు వేయలేని, కర్ర, మరో వ్యక్తి సహాయం లేనిదే ముందుకు కదల్లేని ఫ్లోరైడ్ బాధితులకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పైఅంతస్తులో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫ్లోరైడ్ బాధితుల కాళ్లు, చేతులు పెలుసుగా ఉండి చిన్న ప్రమాదానికి సైతం విరిగిపోతాయి. వారికి ప్రైవేటు ఆస్పత్రుల్లో సేవలు దొరుకుతాయి కానీ, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో ఆ సేవలు అందకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేవలం ఔట్ పేషెంట్ (ఓపీ) సేవలకు మాత్రమే పది పడకల వార్డు పరిమితమైంది. వార్డులో ఇన్ పేషెంట్లు సేవలు లేకపోవడంతో బెడ్లపై పిల్లులు పడుకుంటున్న పరిస్థితి.

● పాలకుల వైఫల్యంతోనే చేజారింది

“జిల్లాకు మంజూరైన పరిశోధన కేంద్రం కలకత్తాకు తరలిపోయింది. స్థానికంగా పరిశోధన కేంద్రం పనుల్లో ఏ మాత్రం ప్రగతి లేకపోవడంపై ఫ్లోరోసిస్ నిర్మూలన సమితి ఆధ్వర్యంలో ఎన్ఐఎన్‌లో పని చేస్తున్న డాక్టర్ కందారేను పలుమార్లు కలిశాం. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫైల్ ఢిల్లీకి పంపాం, దాన్ని సంబంధిత వ్యక్తులు ఫాలోఅప్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. దీంతో ఢిల్లీలోని నేషనల్ గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌కు వెళ్లి ఫ్లోరైడ్ పరిశోధన కేంద్రానికి సంబంధించిన అధికారి రాజశేఖర్‌ను కలిశాం. ఆయనతో గంటన్నర పాటు భేటీ కాగా, జిల్లాకు మంజూరైన కేంద్రం కలకత్తాకు వెళ్లిందని స్పష్టమైంది. మన జిల్లా నుంచి పరిశోధన కేంద్రం చేజారి పోవడానికి పాలకులే కారణం. ఇక జిల్లా ఆస్పత్రిలో పనిచేస్తున్న అర్థోపెడిక్ వైద్యులు వారి సొంత క్లీనిక్‌లలో ఫ్లోరైడ్ బాధితులకు చికిత్సలు చేస్తారు, అదే ప్రభుత్వ ఆస్పత్రిలో చేయకపోవడానికి కారణం లాభాపేక్ష తప్ప మరొకటి లేదు. ఫ్లోరైడ్ వార్డు సేవలపై సమాచార హక్కు చట్టం కింద ఫ్లోరోసిస్ నిర్మూలన సమితి కార్యకర్తలు సమాచారం కోరినా ఇచ్చేందుకు నిరాకరించడంలో సూపరింటెండెంట్ ఉద్దేశం ఏంటో అర్థం చేసుకోవాలి.”

- కంచుకట్ల సుభాష్, ఫ్లోరోసిస్ నిర్మూలన సమితి కన్వీనర్

గిరిజనుల అటవీ హక్కుల చట్టం

పకడ్బందీగా అమలుచేయాలి



పోస్టర్ విడుదల చేస్తున్న మునినాయక్ తదితరులు

● మేరావత్ మునినాయక్

నాగార్జునసాగర్: గిరిజనుల అటవీ భూముల చట్టం పకడ్బందీగా అమలు చేయాలని టెయిల్‌పాండ్ భూ నిర్వాసితుల సంఘం ప్రధాన కార్యదర్శి మేరావత్ మునినాయక్ అన్నారు. శుక్రవారం సాగర్ హిల్‌కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్లుగా పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టం-2006ను అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 12 వేల ఎకరాల అటవీ భూములను గిరిజనులు 30 ఏళ్లకు పైగా సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఈ భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని 2008లో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. టెయిల్‌పాండ్‌లో భూములు కోల్పోయిన రైతులుకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ముంపునకు గురైన ఎత్తిపోతల పథకాలను పునర్నిర్మించాలని, ఎత్తిపోతల పథకాలు లేని గ్రామాలకు నూతనంగా ఏర్పాటు చేయాలన్నారు. అటవీ సాగుదారులపై కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10న తిరుమలగిరిలో నిర్వహించే జిల్లా స్థాయి అటవీ భూముల సాగుదారుల సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ముడావత్ రామారావు, కృష్ణ, చర్క యాదగిరి, దేవుజా, రవినాయక్, రాంజీ, బిచ్చు, తావుర్ సింగ్, జ్యోతి, సాలీ, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ మీదుగా రెండు ప్రత్యేక రైళ్లు

● కాచిగూడ నుంచి కాకినాడ వరకు

మిర్యాలగూడ టౌన్: దక్షిణమధ్య రైల్వే ఈ నెలలో జిల్లా మీదుగా ప్రత్యేక రైళ్లు నడపనుంది. హైదరాబాద్‌లోని కాచిగూడ నుంచి కాకినాడ వరకు ఈ రైళ్లు నడవనున్నాయి. ఈ నెల 10, 12 తేదీల్లో 07452 నెంబర్ గల రైలు కాచిగూడ నుంచి సాయంత్రం 6.45 గంటలకు బయల్దేరనుంది. ఈ రైలు మల్కాజ్‌గిరి, నల్లగొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గూడూర్, విజయవాడ, గుంటూర్, ఏలూరు, తాడేపల్లిగూడ, రాజమండ్రి, సామర్లకోటల మీదుగా ప్రయాణించి మరుసటిరోజు ఉదయం 5.40కు చేరుతుంది. 07453 నెంబర్ గల మరో రైలు ఈ నెల 11, 13 తేదీల్లో కాకినాడ నుంచి సాయంత్రం 5 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు కాచిగూడకు చేరుతుంది. 07457 నెంబర్ గల రైలు 15న కాకినాడ నుంచి సాయంత్రం 6.10కి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6 గంటలకు కాచిగూడకు చేరుతుంది. మిర్యాలగూడ మీదుగా ప్రయాణించే 17256 నెంబర్‌గల హైద్రాబాద్-నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ వేళల్లో మార్పులు జరిగాయి. తెల్లవారు జామున 4.25కు విజయవాడ చేరి 4.40కు బయలుదేరాల్సిన ఈ రైలు ఉదయం 4.35 గంటలకు చేరుకొని 4.50 గంటలకు బయల్దేరుతుంది. గుడివాడ, మండవెల్లి, కైకలూరు, ఆకివీడు, భీమవరం, పాలకొల్లు స్టేషన్లకు చేరే సమయంలో 10 నిమిషాల లోపు వ్యవధిలో మార్పులు జరిగాయి. నర్సాపురానికి మాత్రం నిర్దేశించిన సమయంలోనే ఉదయం 8.40 చేరుకుంటుందని రైల్వే అధికారులు తెలిపారు. ప్రత్యేక రైళ్ల నిర్దిష్ట సమయంపై పూర్తి సమాచారం ప్రస్తుతానికి అందలేదని స్టేషన్ మాస్టర్ తెలిపారు.

ఈ నెలలో బ్యాంకులకు తొమ్మిది సెలవులు

● వరుసగా నాలుగు రోజులు బంద్ ● ఏటీఎంలలో నగదు కష్టాలు


మిర్యాలగూడ: ఈ నెలలో బ్యాంకులకు ఏకంగా తొమ్మిది రోజులు సెలవులు వచ్చాయి. ఇందులో వరుసగా నాలుగు రోజులు, మరో పర్యాయం మూడు రోజులు సెలవులు వస్తుండటంతో బ్యాంకు ఖాతాదారులు ముందస్తు జాగ్రత్త పడుతున్నారు. వరుస సెలవులతో ఏటీఎంలలో నగదు పెట్టే అవకాశాలు లేకపోవడంతో నగదు కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి రానుంది. ఈ నెల 6, 20 తేదీలు ఆదివారం సాధారణ సెలవులు. 12న రెండో శనివారం అంతేకాక 13 ఆదివారం, 14 శ్రీకృష్ణాష్టమి సందర్భంగా జాతీయ సెలవు దినం కాగా, 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం బ్యాంకులను మూసివేస్తారు. దీంతో ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు సెలవులు వచ్చాయి. ఆ తర్వాత 25 శుక్రవారం వినాయక చవితి పబ్లిక్ హాలిడే, 26న నాలుగో శనివారం బ్యాంకులు పని చేయవు. 27 ఆదివారం సాధారణ సెలవు. ఫలితంగా ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు వరుసగా మూడు రోజుల పాటు బ్యాంకులకు సెలవులు వస్తున్నాయి. మొత్తం మీద ఒక నెలలోనే తొమ్మిది రోజుల పాటు బ్యాంకులకు సెలవు కావడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడనున్నారు.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)

ప్రస్తుతం : 500.60 (అడుగులు) (116.25 టీఎంసీలు)

నీటి విడుదల

ఎడమ కాల్వ : నిల్

కుడి కాల్వ : నిల్

జలవిద్యుత్ కేంద్రం : నిల్


ఎస్ఎల్‌బీసీ : 400 క్యూసెక్కులు

అవుట్ ఫ్లో : 709 క్యూసెక్కులు

ఇన్‌ఫ్లో : 709 క్యూసెక్కులు

శ్రీశైలం నీటిమట్టం : 778.00 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు

ప్రస్తుతం : 632.70 అడుగులు

ఇన్‌ఫ్లో : నిల్

అవుట్‌ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం




పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు

ప్రస్తుత నీటి నిల్వ : 3.20 టీఎంసీలు

ఇన్‌ఫ్లో : నిల్

అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21అడుగులు కాగా, 20.5 అడుగులుగా నమోదైంది.

పకడ్బందీగా గొర్రెల పంపిణీ పథకం

● నల్లగొండ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్



సమావేశంలో మాట్లాడుతున్న నల్లగొండ కలెక్టర్

(ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

గొల్ల,కుర్మల ప్రయోజనం చేకూర్చే గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బంధీగా జిల్లాలో ముందుకు తీసుకెళ్తున్నట్లు నల్లగొండ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 486 సొసైటీల్లో 68,959 మంది సభ్యులున్నారని, ఇందులో ఏ గ్రూపు కింద 32,314, బి గ్రూపులో 32,112 మందిని డ్రా పద్ధతిలో ఎంపిక చేసినట్లు తెలిపారు. ఏ గ్రూపునకు సంబంధించి 32,314 మందికి పది విడతలుగా ఈ సంవత్సరం గొర్రెల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాకు గొర్రెల కొనుగోలుకు ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో కొంత భాగాన్ని కేటాయించారని వివరించారు. మొదటి విడతలో 117 గ్రామాలకు చెందిన 3,213 మందికి గొర్రెలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటి వరకూ 106 గ్రామాలకు చెందిన 2,650 మందికి యూనిట్లు ఇచ్చినట్లు తెలిపారు. హరితహారం కింద 2లక్షల సుబాబు మొక్కల్ని నాటబోతున్నామన్నారు. గొర్రెల కొనుగోలు విషయంలో బ్రోకర్లు ఉన్న విషయాన్ని గుర్తించి మండలంలో తహసీల్దార్, ఎంపీడీవోలతో విజిలెన్స్ బృందాలు ఏర్పాటు చేశామని, గొర్రెల కొనుగోలులో అక్రమాలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు వచ్చినా విచారించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సరిహద్దు ప్రాంతమైన మాచర్ల నుంచి కొనుగోళ్ల నిలిపివేశామని, నిఘాను పటిష్టం చేసేందుకు సరిహద్దుల్లోని నాగార్జునసాగర్, దామరచర్ల వద్ద రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిఘాను మరింత పటిష్టం చేసేందుకు ఎస్పీ మొదలు కిందిస్థాయి అధికారి వరకు గొర్రెల కొనుగోలు అక్రమాలపై విచారించేందుకు వారిని భాగస్వామ్యం చేశామన్నారు. గొర్రెల కొనుగోలు, పంపిణీ చేసిన గొర్రెల్లో అవకతవకలు, ఎవరైనా అధికారులు డబ్బులు డిమాండ్ చేసినా, అక్రమాలకు సంబంధించి ఎవరైనా తమకు నేరుగా ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1800425144 ఏర్పాటు చేశామని, దీంతోపాటు పశు సంవర్ధక శాఖ ఏడీ ఒకరిని ప్రత్యేకంగా నిఘా కోసమే ఏర్పాటు చేశామని, ఆయన సెల్:9440454602కు ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు.

అక్రమాలకు ఆస్కారం లేదు

● జిల్లాలో మూడు మాసాల్లో పూర్తిస్థాయిలో యూనిట్ల పంపిణీ ● యాదాద్రి కలెక్టర్ అనిత



మాట్లాడుతున్న కలెక్టర్

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ పథకంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో అవినీతి, అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లో ఆస్కారంలేదని కలెక్టర్ అనితా రామచంద్రన్ అన్నారు. జిల్లాకు నెల్లూరు జాతి గొర్రెలను కేటాయించడంతో ఆజాతి గొర్రెల రంగు మన జిల్లా గొర్రెల రంగు, జాతి ప్రత్యేకమైనదని, దీంతో రీసైక్లింగ్‌కు అస్కారం ఉండదన్నారు. శుక్రవారం జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఆమె జిల్లాలో గొర్రెల పంపిణీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నందున గొర్రెల యూనిట్ల పంపిణీ మందకొడిగా సాగుతుందన్నారు. గ్రామానికి 12 యూనిట్లు, వారంలో మూడు గ్రామాల చొప్పున మూడు మాసాల్లో జిల్లాలో యూనిట్ల పంపిణీ పూర్తిచేయడానికి కార్యాచరణను సిద్ధం చేశామన్నారు. నెల్లూరులో పశువైద్య అధికారులతో ఏర్పాటు చేసిన మూడు బృందాలు ఉన్నాయని, వారు అక్కడ గొర్రెల కాపరులతో మాట్లాడి.. లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న గొర్రెలకు ట్యాగింగ్‌చేసి, ఫొటోగ్రఫీ పూర్తి చేసి జిల్లాకు రవాణా చేస్తారన్నారు.

ఆర్పీ ముఠా గుట్టురట్టు

మునుగోడు: నల్లగొండ జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైస్ పుల్లింగ్, రేడియేషన్ పవర్ పేరుతో లక్షకు రూ.10లక్షలు వస్తాయంటూ ప్రజలను మోసం చేసిన ముఠా గుట్టు రట్టయ్యింది. ఈ అక్రమ దందాకు పాల్పడిన ముఠాకోసం పోలీసులు వారం రోజులుగా ముమ్మర ప్రయత్నాలు సాగించారు. ఈక్రమంలో ఆ ముఠా జాడను పోలీసులు గుర్తించినట్లు సమాచారం. కర్నాటకకు చెందిన ప్రిన్స్ అలియాస్ ఫర్హాన్, టాబులు కొంతకాలంగా హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. సోదరులైన ఈ ఇరువురు ఆర్పీ దందాను ప్రారంభించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఆర్పీ దందాతోపాటు గుప్త నిధుల తవ్వకాలు వంటి దందాలకు పాల్పడుతూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో వీరికి మునుగోడుకు చెందిన పలువురితో పరిచయమైనట్లు తెలుస్తోంది. ఈ పరిచయంతో ఆర్పీ పేరుతో లక్షలకు పది లక్షలు సులువుగా సంపాదించ వచ్చునని ఇక్కడివారికి ఆశ చూపారు. వారితోపాటు పలువురు స్థానికుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. మునుగోడు, నల్లగొండ, దేవరకొండ, నార్కట్‌పల్లి, మిర్యాలగూడ తదితర ప్రాంతాలకు చెందిన బాధితులు ఉన్నట్లు తెలుస్తుంది. బాధితుల్లో రాజకీయ నాయకులు, వివిధ వ్యాపారులతోపాటు మహిళలు ఉన్నట్లు సమాచారం. బాధితులనుంచి సుమారు రూ.4కోట్లు వసూళ్లు చేసినట్లు తెలుస్తోంది. సాధు అనే వ్యక్తి లండన్ మెటల్ ఎక్ఛైంజ్ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారని, కొద్ది రోజుల్లోనే తమ వ్యాపారం అనుకున్నట్లుగా సాగుతుందని ఇక్కడి ప్రజలను నమ్మబలికిన మాయగాళ్లు ఇటీవల హైదరాబాద్‌లో సన్మానం ఏర్పాటుచేశారు. ఈ సన్మానోత్సవాన్ని పురస్కరించుకొని బాధితులను పిలుపించుకొని విందువినోదాలతో సంబురాలు నిర్వహించినట్లు తెలిసింది. ఆర్పీ పేరుతో వసూలు చేసిన అక్రమ వసూళ్లపై బాధితులనుంచి ఎలాంటి ఫిర్యాదు లేకపోవడంతో చర్యలు తీసుకోలేక పోతున్నామని పోలీసులు సమాధానం ఇస్తున్నారు. కానీ ఈ గుట్టు తెలుసుకున్న పోలీసులు పలువురు బాధితులను విచారించగా తమనుంచి వసూలు చేసిన డబ్బులు నిజమేనని ఒప్పుకున్నట్లు, ఈ విషయంపై పోలీసులు స్పందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

యాదాద్రిలో పవిత్రోత్సవాలు పరిసమాప్తి

● స్వయంభువులు, అలంకార మూర్తులకు పవిత్రల అలంకరణ ● నేటినుంచి నిత్యకల్యాణాలు.. బ్రహ్మోత్సవాలు ప్రారంభం







అలంకారమూర్తులకు హారతి ఇస్తున్న అర్చకులు, పవిత్రలను బుట్టలలో తీసుకువెళ్తున్న అర్చకులు, కలెక్టర్‌కు ఆశీర్వచనాలు అందజేస్తున్న అర్చకులు

యాదాద్రి టౌన్: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం బాలాలయ యాగశాలలో మహాపూర్ణాహుతిపర్వాలతో మూడురోజులుగా ఆగమ శాస్త్రపద్ధతిలో కొనసాగుతున్న పవిత్రోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. తొలుత బాలాలయ మండపంలో ఉత్సవమూర్తులను నవ కలశాలతో అభిషేకం నిర్వహించి తులసి దళాలతో అర్చించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను దివ్యమనోహరంగా అలంకరించిన అర్చకులు ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. స్వామి సేవ ముందు 108 పోగులతో ప్రత్యేకంగా తయారు చేసిన పవిత్రలకు ఆరాధనలు జరిపారు. యాగశాలలో మూల మంత్రాలతో హోమం జరిపి మహాపూర్ణాహుతి పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళవాయిధ్యాలతో పూజారులు పవిత్రమాలలను ప్రధానాలయంలోని స్వయంభువుల, ప్రతిష్టా అలంకార మూర్తుల వద్ద ప్రత్యేకపూజలు జరిపి స్వామి, అమ్మవార్లను అలంకరించారు. ఆలయంలో ఏడాది కాలంపాటు నిత్యపూజా కైంకర్యాల్లో జరిగిన అపచారాల, దోషాల నివారణకు ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీ వైష్ణవ దేవాలయల్లో పవిత్రోత్సవాలు నిర్వహిస్తారని, పవిత్రీకరించిన పవిత్రలను స్వామి, అమ్మవార్లకు అలంకరించడంతో ఉత్సవాలు ముగుస్తాయని, అదేవిధంగా భక్తులు పవిత్ర మాలలను ధరించి పాపాలనుంచి విముక్తి పొందుతారని అర్చకులు తెలిపారు. ఈ విశేష పూజాపర్వాలను దేవస్థాన స్థానాచార్యులు సందుగుల రాఘవాచార్యులు, ప్రధానార్చకులు నల్లన్‌తీఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కారంపూడి నరసింహాచార్యులు, ఉప ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, చింతపట్ల రంగాచార్యులు, అర్చకబృందం నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈవో గీతారెడ్డి, కలెక్టర్ అనితారామచంద్రన్, ఆర్డీవో భూపాల్‌రెడ్డి, ఏఈవో దోర్బల భాస్కరశర్మ, పర్యవేక్షకులు సంద్ర మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.

ఆండాల్ అమ్మవారి ఊంజల్‌సేవ

యాదాద్రి శ్రీ లక్ష్మీనృసింహుడి సన్నిధిలో కొలువైన ఆండాల్ అమ్మవారి ఊంజల్‌సేవా పర్వాలు శుక్రవారం నేత్రపర్వంగా సాగాయి. బాలాలయంలో సాయంత్రవేళ ఆండాల్ అమ్మవారిని దివ్యమనోహరంగా అలంకరించిన అర్చకులు ప్రత్యేకసేవలో తీర్చిదిద్దారు. అర్చకులు ఊంజల్ సేవకు వేద మంత్రాలతో పూజలు నిర్వహించగా మహిళా భక్తులు మంగళ నీరాజనాలు పాడారు.

నేటినుంచి నిత్యకల్యాణాలు.. బ్రహ్మోత్సవాలు ఆరంభం

యాదాద్రిక్షేత్రంలో పవిత్రోత్సవాల సందర్భంగా భక్తులు నిర్వహించుకునే కల్యాణాలు, బ్రహ్మోత్సవాలు, సుదర్శనహోమాలు రద్దుచేశారు. పవిత్రోత్సవాలు శుక్రవారంతో పరిసమాప్తికావడంతో శనివారం తిరిగి స్వామి కల్యాణాలు, బ్రహ్మోత్సవాలు, సుదర్శన హోమ పూజలు ఆరంభంకానున్నాయని ఈవో గీతారెడ్డి తెలిపారు.

నేటినుంచి పాతగుట్ట ఆలయంలో..

యాదాద్రి దేవస్థాన అనుబంధ ఆలయమైన పాత గుట్ట దేవాలయంలో శనివారంనుంచి మూడు రోజులపాటు పవిత్రోత్సవాలు కొనసాగనున్నాయి. 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాలు ఆగమశాస్త్ర పద్ధతిలో కొనసాగుతాయి. కాగా 6,7తేదీల్లో భక్తులు జరిపించుకునే మొక్కుకల్యాణాలు రద్దు చేసినట్లు, శనివారం సాయంత్రం 6గంటలకు స్వస్తివాచనంతో పవిత్రోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నట్లు దేవస్థాన ఈవో గీత ప్రకటనలో తెలిపారు.

కలెక్టర్ పూజలు

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని శుక్రవారం జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్ దర్శించకున్నారు. అర్చకులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆమె బాలాలయంలోని కవచమూర్తుల చెంత అష్టోత్తరపూజల్లో పాల్గొన్నారు.

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామికి శుక్రవారం భక్తులనుంచి 6లక్షల40 వేల 526 రూపాయల ఆదాయం సమకూరింది.

టెట్ ఫలితాలు విడుదల

నల్లగొండ: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. డీఎస్సీకి అర్హత పరీక్ష కావడంతో అభ్యర్థులు పెద్దఎత్తున హాజరై పరీక్ష రాశారు. గతనెల 23న ఉదయం పేపర్-1, మధ్యాహ్నం -2 పరీక్షలు కొనసాగాయి. ఇందుకు సంబంధించిన ఫలితాలను విద్యాశాఖ విడుదల చేసింది.

ఉమ్మడి జిల్లాలో అభ్యర్థులు, అర్హుల వివరాలు

పేపర్ 1

	అభ్యర్థులు	అర్హులు
నల్లగొండ	5401	3071
సూర్యాపేట	2196	1376
యాదాద్రి	284	177

పేపర్-2(తెలుగు)

	అభ్యర్థులు	అర్హులు
నల్లగొండ	17,482	3666
సూర్యాపేట	4980	1061
యాదాద్రి	1207	247

పేపర్-2(సోషల్‌స్టడీస్)

	అభ్యర్థులు	అర్హులు
నల్లగొండ	8926	1973
సూర్యాపేట	2451	563
యాదాద్రి	599	144

పేపర్-2(మ్యాథ్స్-సైన్స్)

	అభ్యర్థులు	అర్హులు
నల్లగొండ	8556	1693
సూర్యాపేట	2529	498
యాదాద్రి	608	103

పేద విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం : టీఆర్ఎస్వీ

చౌటుప్పల్ టౌన్ : పేద విద్యార్థుల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో శుక్రవారం టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు టీఆర్ఎస్వీలో సభ్యత్వం తీసుకొని ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. గతంలో ఎన్నడు లేని విధంగా విద్యారంగానికి టీఆర్ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు నలపరాజు రమేష్, ఒంటెద్దు లింగస్వామి, మలిగె బాలకృష్ణ, ఏడుకొండలు, ఆకాష్ రెడ్డి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతపూజలు

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో జరిగిన పూజాకార్యక్రమాల్లో ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎంపీపీ సార సరస్వతీ, జడ్పీటీసీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, దేవాలయం చైర్మన్ అంకం యాదగిరి, కోట మల్లారెడ్డి, కందాడి భూపాల్‌రెడ్డి, డి.చంద్రం, గుండు మధు, తంతరపల్లి వెంకటేష్ పాల్గొన్నారు. శ్రీమార్కండేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన పూజల్లో చిట్టిపోలు వసంత, సీత వీరమ్మ, గుర్రం వజ్రమ్మ, రచ్చ చంద్రకళ, ఎలగందుల రాజ్యలక్ష్మీ, దేవాలయం చైర్మన్ కర్నాటి పాండు, లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో బత్తుల బాలాజీ, విడెం విష్ణు, చిట్టిమల్ల లక్ష్మయ్య పాల్గొన్నారు. కనుముకుల వేంకటేశ్వరస్వామి ఆలయంలో కోట మల్లారెడ్డి, పుష్పలత ఆధ్వర్యం లో సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి, అయ్యప్పస్వామి, మార్కొండేయస్వామి, బాలాజీ రామకృష్ణ దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ పూజలు వైభవంగా జరిగాయి. పూజా కార్యక్రమాల్లో సర్పంచ్ బొంగు లావణ్య, దేవరపల్లి కరుణశ్రీ, బత్తుల లత, కాసుల సరస్వతి, బొబ్బిళ్ల సంధ్య, దేవరకొండ అరుణ, చింతల ఉమామహేశ్వరి, ఉడుగు అర్చన, దాడి పద్మ, మునుకుంట్ల పద్మావతి, తంబరేని ప్రమీల, నాంపల్లి రేణుక పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: కొయ్యలగూడెం శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో జెల్ల వజ్రమ్మ, కొలను యశోద, జెల్ల లలిత, గుర్రం సువర్ణ, చిప్ప నర్సమ్మ, వర్కాల సుగుణమ్మ, గడ్డం లలిత, రాపోలు సువర్ణ, అమృత పాల్గొన్నారు.

వలిగొండ: మండల కేంద్రంలోని స్థానిక శ్రీహరిహర త్రిశక్తి ఆలయంలో వరలక్ష్మీ వ్రత పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లక్ష్మీదేవిని రకరకాల పూలతో అలంకరించారు. మహిళలు వాయినాలు ఇచ్చుకున్నారు.



పోచంపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో...



చౌటుప్పల్‌లో పూజల్లో పాల్గొన్న మహిళలు



పోచంపల్లి లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న ఎంపీ బూర నర్సయ్యగౌడ్



బెల్జియం దేశస్థులను సన్మానిస్తున్న దృశ్యం

● బెల్జియం దేశస్థుల సేవలు అభినందనీయం

చౌటుప్పల్ రూరల్: దండుమల్కాపురంలోని వెబర్ చైల్డ్ హోం అభివృద్ధికి బెల్జియం దేశస్థులు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంపీపీ చిల్కూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బెల్జియం దేశస్థులను గ్రామపంచాయతీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సోమ అరుణ, ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వెబర్ చైల్డ్‌హోం నిర్వహకులు జ్యోతి కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

● పార్లమెంటులో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

వలిగొండ: ఎస్సీవర్గీకరణకు పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రిలే దీక్షలు చేపట్టారు. దీక్షలకు వైస్ఎంపీపీ కుంభం వెంకట పాపిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి మద్దతు తెలిపారు.

● డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలి

రామన్నపేట : డ్రగ్స్ నిర్మూలనకు ప్రతిఒక్కరూ సహకరించాలని రామన్నపేట ఎక్సైజ్ సీఐ జి.నాగలత, పోలీస్ సీఐ ఎం.శ్రీనివాస్‌లు కోరారు. శుక్రవారం రామన్నపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ హిందూ, నలంద కళాశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ కృష్ణయ్య గౌడ్, హిందూ కళాశాల కరస్పాండెంట్ కనకంటి భాస్కర్‌రావు, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, తుమ్మల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

● ఎంపీపీపై దుష్ప్రచారాన్ని మానుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : భూవివాదంలో పోచంపల్లి ఎంపీపీపై దివ్యాంగుల సంఘం రాష్ట్ర నాయకులు దుష్ప్రచారం చేయడం తగదని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బైరు రామాంజనేయులు గౌడ్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గుండు మధు, నాయకులు గుండ్ల వెంకట్‌రెడ్డి, సిలివేరు బాల్‌నర్సింహ పాల్గొన్నారు.

● మార్కండేయ దేవస్థాన నూతన కమిటీ

చౌటుప్పల్‌టౌన్: శివభక్త మార్కండేయ దేవస్థాన కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం దేవాలయ ఆవరణలో జరిగింది. అధ్యక్షుడిగా వనం ధనుంజయ, ఉపాధ్యక్షులుగా తిరందాసు రామలింగం, బడుగు జయప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం నర్సింహా, సహాయకార్యదర్శిగా గోశిక అంజయ్య, కోశాధికారిగా నోముల రఘునాద్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో చిక్క నర్సింహా, బడుగు శ్రీరాములు, బడుగు బలరాములు, గోశిక స్వామి, బడుగు యాదగిరి, గోశిక విఠలేశ్వర్, బడుగు అంజయ్య పాల్గొన్నారు.

● ట్రినిటీ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

చౌటుప్పల్ టౌన్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ట్రినిటీ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు తుపాకుల ముత్యాలు కోరారు. శుక్రవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ మండల అధ్యక్షులు బొల్లోజుసందీప్, మధు, చక్రి, చంటి, జహంగీర్, రజనీకాంత్, ప్రశాంత్, అమీర్, రాకేష్‌లు పాల్గొన్నారు.

● మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని నక్కశివకుమార్‌గౌడ్ ఇటీవల రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందాడు. అతడి కుటుంబాన్ని శుక్రవారం ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ పరామర్శించారు. ఎంపీపీ సార సరస్వతీ, జడ్పీటీసీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, కోట మల్లారెడ్డి, కందాడి భూపాల్‌రెడ్డి తదితరుల ఆయన వెంట ఉన్నారు.



పట్టువస్త్రాలు అందజేస్తున్న సందీప్‌రెడ్డి

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం

టీడీపీ జిల్లా కన్వీనర్ సందీప్‌రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం: కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని పార్టీ జిల్లా కన్వీనర్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపురం మండల కేంద్రానికి చెందిన టీడీపీ కార్యకర్త ఇడెం రవీందర్ కుమార్తె వివాహం సందర్భంగా కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి నూతన వధువరులకు పట్టువస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లాఉపాధ్యక్షుడు చెన్నగోని అంజయ్యగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు కుందారపు యాదయ్య, హన్మాబాయి, బోడపట్ల భాస్కర్‌రెడ్డి, ముత్యాల విజయ్‌కుమార్, దోనూరి చంద్రశేఖర్‌రెడ్డి, ముత్యాల నర్సింహా, రాచకొండ రవి, కొండూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచులకు అండ కల్యాణలక్ష్మి : ఎమ్మెల్యే పైళ్ల

వలిగొండ: ప్రతి పేదింటి ఆడపడుచుకు కొండంత అండ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని పొద్దటూరు, ఎదుల్లగూడెం, మాందాపురం, నాతాళ్లగూడెం, లింగరాజుపల్లి, వలిగొండ గ్రామాల్లోని లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను స్వయంగా ఎమ్మెల్యే వారి ఇళ్లవద్దకు వెళ్లి అందజేశారు. కల్యాణ లక్ష్మీ చెక్కుతో పాటు సంప్రదాయబద్దంగా ఒక చేనేత చీర, జాకెట్ ముక్క, దోతి, తువాలతో కూడిన ఒక గిఫ్ట్ ప్యాక్‌ను లబ్దిదారులకు అందించారు. చేనేతకు చేయూత కోసమే ఈ గిఫ్ట్ ప్యాక్ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నీతి, నిజాయతీగా రాజకీయాల్లో కొనసాగుతున్నానని, కొందరు తనపై లోకాయుక్తకు వెళ్తాననడం అర్ధరహితమని ఎమ్మెల్యే తెలిపారు. ఎలాంటి అవినీతికి పాల్పడకుండా నిబద్దతో ప్రజాసేవ చేస్తున్నానని, నా పై అసత్య ఆరోపణలు చేసే బదులు ప్రజాసేవ చేయాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, జడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ గంగదారి రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ మారగోని జంగాలుగౌడ్, సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, మత్స్యగిరి దేవస్థాన కమిటీ చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ అయిటిపాముల జ్యోతి సత్యనారాయణ, తహసీల్దార్ భీంపాక యాదయ్య, ఎంపీడీవో విజయ నాయక్, టీఆర్ఎస్ నాయకులు పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, టీఆర్ఎస్‌మండల అధ్యక్షులు బద్దం భాస్కర్‌రెడ్డి, పీఆర్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, యుగేందర్‌రెడ్డి, శివశాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

సీపీఎం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



పోచంపల్లిలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

వలిగొండ: వామపక్షపార్టీలు, నవతెలంగాణ పత్రికను ముఖ్యమంత్రి కేసీఆర్ దురుసుగా, అహంభావంతో మాట్లాడినందుకు నిరసనగా మండలకేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వేముల మహేందర్, మద్దెల రాజయ్యలు మాట్లాడుతూ కేసీఆర్ చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా వామపక్షాలపై విమర్శలు చేయడం దారుణమన్నారు. దళితులకు మూడెకరాల భూమి, కేజీ టు పీజీ ఉచిత విద్య, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, రైతులకు గిట్టుబాటు ధర, ఉపాధి కూలీలకు పనులు కల్పించి బకాయి వేతనాలు చెల్లించాలని సీపీఎం, వామపక్షపార్టీల నాయకులు ప్రశ్నించకూడదా అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కొండ కిష్టయ్య, చీరిక శ్రీశైలంరెడ్డి, గర్దాసు నర్సింహా, దొడ్డి భిక్షపతి, మీర్లపల్లి బొందయ్య, జక్క రాఘవరెడ్డి, కర్నాటి సత్యనారాయణ, కల్కూరి శ్రీనయ్య, మైసొల్ల వెంకటేశం పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : వామపక్షాలపై దురహంకారంతో మాట్లాడిన సీఎం వైఖరికి నిరసనగా పోచంపల్లిలో సీపీఎం ప్రజాసంఘాల ఆద్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బొక్క సత్తిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిజాం రాజును తలపించే విధంగా కేసీఆర్ పాలన సాగుతుందన్నారు. ప్రతిపక్షాలు, వామపక్షాలపై నిరంకుశంగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఎం ప్రజాసంఘాల నాయకులు కోడె బాల్‌నర్సింహ, గడ్డం వెంకటేష్, బొక్క బాల్‌రెడ్డి, కోట రాంచంద్రారెడ్డి, జంజిరాల రాములు, జెర్రీగల కృష్ణ, అంజయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట మండలాల వినియోగదారులు ఈ నెల 3 నుంచి 4వరకు బుకింగ్ చేసుకున్నా వారికి శనివారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయబడును.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి - గౌతమ్‌నంద

శ్రీనివాస - ఫిదా

భూదాన్‌పోచంపల్లి

సాయిరాం : నక్షత్రం



తెలంగాణ ప్రభుత్వం నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు సరైన చర్యలే తీసుకునప్పటికీ సాంకేతికంగా ఎదురవుతున్న సమస్యల వల్ల అనధికారిక కోతలు మొదలయ్యాయి. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పలు దఫాలుగా ఆరు గంటలకు పైగా ప్రతిరోజు విద్యుత్ సరఫరా నిలిచి పోతోంది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా నెలలుగా పల్లెల్లో కూడా గృహ వినియోగదారులకు 24గంటల కరెంట్‌ను సరఫరా చేస్తున్న ప్రభుత్వం, గతనెల 19నుంచి నల్లగొండ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్ అందిస్తున్న విషయం తెలిసిందే. అటు గృహ, వ్యవసాయానికి నిరంతరా యంగా 24గంటల కరెంట్ వల్ల టెక్నికల్ సమస్యలు అధికమయ్యాయి. అయితే వ్యవసాయ రంగానికి 24గంటల కరెంట్ వల్ల ముందు జాగ్రత లేని ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లపై లోడు పడుతుండ డంతో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నా.. తిరిగి మరమ్మతు చేసేందుకు ట్రాన్స్ కోయంత్రాంగం సమయం తీసుకుంటుండటంతో ఇబ్బందులు తప్పడంలేదు. ముఖ్య పట్టణాలు మినహాస్తే మండల కేంద్రాలు, గ్రామాల్లో కరెంట్ సమస్యలు అధికమే అని చెప్పవచ్చు. అయితే జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ సమస్యలు లేకునప్పటికీ చాలా ప్రాంతాల్లో సాంకేతిక ఇబ్బందుల వల్ల కరెంట్ సమస్యలు అధికమయ్యాయి.

● నల్లగొండ/యాదాద్రి/కోదాడ

విద్యుత్ వెతలు

24గంటల కరెంట్ అమలుకు నోచుకోకముందు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 16వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ వాడకంలో ఉండేది. అయితే ప్రస్తుతం ప్రతిరోజు 26 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. విద్యుత్ వినియోగం పెర గడంతో సాంకేతికంగా ఇబ్బందులు వస్తున్నాయి. 220/32కేవీ ఉప కేంద్రాలు 4 ఉండగా, 132/33కేవీ ఉపకేంద్రాలు 20ఉన్నాయి. అదేవి . దంగా 33/11కేవీ ఉప కేంద్రాలు 286 ఏర్పాటు చేశారు. వీటి ద్వారా 26వేల మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను 3, 51,912 వ్యవసాయ కనెక్షన్లు, 8,03,992గృహ అవసరాలకు విద్యుత్ సరఫరా చేయా ల్సిఉంది. అదేవిధంగా పరిశ్రమలు 12,880, వీధి దీపాలు 5100, వాటర్ వర్క్స్ 6036, ఇతర వినియోగదారులు 4970మంది ఉంటారు. అంటే మొత్తం 12లక్షల72వేల476 కనెక్షన్లకు నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేయాల్సిఉంది. 24గంటల కరెంట్‌కు ముందు గతంలో వ్యవసాయానికి ప్రతిరోజు రెండు విడతలుగా ఉదయం 6గంటలు, రాత్రి మూడు గంటలు ఇచ్చేవారు. ప్రస్తుతం అందుకు భిన్నంగా నిరంతరాయంగా సరఫరా చేస్తున్నారు. గతంలో అవాంతరాలు ఎదురైనప్పుడు మూడు విడతలుగా విద్యుత్‌ను సరఫరా చేసేవారు. ఇక ఉమ్మడి జిల్లా అంతా 26,418విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, 70,500 సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు, 96 వేలకు పైగా త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. ఇకపోతే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురైనప్పుడు వాటిని సకాలంలో మరమ్మతు చేసి ఇచ్చేవారు కరువయ్యారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో సకాలంలో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు కాగా, రోజుల తరబడి విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడే పరిస్థితులున్నాయి. సాంకేతిక సమస్యలను సకాలంలో అధికమించ కపోతే నిరంతరాయంగా ఇస్తున్న విద్యుత్ వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇదిలా ఉండగా, 100రోజుల్లో లూజులైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, ఇంకా ఇతర మెరు గైన సౌకర్యాలు కల్పించి.. నాణ్యమైన విద్యుత్‌ను సరఫరాకోసం ట్రాన్స్‌కో చేపట్టిన కార్యాచరణ అస్తవ్యస్తంగా ఉండడం వల్ల విద్యుత్ సరఫరాకు ఆటంకాలు తప్పడం లేదు. అదేవిధంగా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణలోపం వల్ల ఎల్‌టీ లైన్ల ఏర్పాటుతోపాటు వివిధ లైన్ల ఏర్పాటు లోప భూయిష్టంగా ఉంటుంది.

ఎక్కడ చూసినా వేలాడే తీగలు

జిల్లాలో ఎక్కడ చూసినా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు.. రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్లు దర్శనమిస్తున్నాయి. జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలో ఎక్కడ చూసినా.. లూజ్ కనెక్షన్లు కనిపిస్తున్నాయి. చిన్నపాటి వర్షానికే గాలి వీచినా సరఫరా నిలిచిపోవాల్సిందే.. చినుకుపడితే చీకటే అని ప్రజలు కూడా అర్థం చేసుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునే పరిస్థితి. పట్టణంలోని అర్బన్ కాలనీనుంచి పహడీనగర్ వరకు ఇళ్ల పైనుంచి హెచ్‌టీ విద్యుత్ లైన్ ఉంది. వారం రోజుల క్రితం తారకరామ నగర్‌లో హెచ్‌టీలైన్ తెగి ఎల్‌టీ లైన్‌పై పడడంతో షార్ట్‌సర్క్యూట్ జరిగి మేకలు మృత్యువాత పడ్డాయి. గృహాల మీదుగా ఉన్న హెచ్‌టీ లైన్‌ను మార్చాలని దివంగత మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి హయాంలోనే ప్రతిపాదనలు జరిగినప్పటికీ ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. బీబీ నగర్ మండలకేంద్రంలో ప్రధాన రహదారి మధ్యనుంచి ఉన్న హెచ్‌టీ లైన్ ప్రమాదకరంగా మారింది. జమీలాపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద విద్యుత్ స్తంభం మూడు చోట్ల విరిగింది. కేవలం తీగల ఆధారంతోనే ఉంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా తుర్కపల్లి మండలంలో దశాబ్దాల క్రితం నిర్మించిన కొత్త కాలనీలో ఇప్పటి వరకు విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయకపోవడంతో కర్రలతో విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఆలేరు మండలంలో ఆలేరు - కొలనుపాక రహదారి పక్కనే కనీస రక్షణ చర్యలు లేకుండా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్ల కారణంగా తరుచూ ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి. గొలనుకొండ వీధుల్లో విద్యుత్ స్తంభాలు నాటిన అధికారులు వాటికి తీగలను అమర్చడం మరిచిపోయారు. రాజాపేట మండలంలో బూరుగుపల్లి, రాజా పేట పట్టణంలో పురాతన ఇనుప స్తంబాలు తుప్పుపట్టి విరిగిపోయే పరిస్థితిలో ఉన్నాయి. మండలంలో ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యుత్ సరఫరా ఆన్‌ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రతి అవసరానికి సబ్‌స్టేషన్‌లో సరఫరా నిలిపివేయాల్సివస్తోంది. అడ్డగూ డూరు మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు ఉండడంతో షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఆత్మకూర్ మండలం కొరటికల్‌లో ఓ రైతు వ్యవసాయ కనెక్షన్‌కోసం 600 మీటర్ల పొడవున కర్రలకే తీగలు అమర్చుకుని విద్యుత్ అవసరాలు తీర్చుకుంటున్నాడు. స్తంబాలకోసం ఎన్ని సార్లు తిరిగినా.. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో విద్యుత్ తీగలు నేలకు తగిలే పరిస్థితి ఉన్నప్పటికీ అధికారులు మాత్రం వాటిని సరిచేసే ప్రయత్నాలు చేయడం లేదు. అదేవిధంగా పోచంపల్లి మార్కెండేయ నగర్‌లో ఇళ్లపై నుంచి విద్యుత్ తీగల కారణంగా బట్టలు ఆరవేయడానికి కూడా మహిళలు భయపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారింది. లోపాలను ఎప్పటికప్పుడు సరిచేయాల్సిన అధికారుల్లో నిర్లక్ష్య దోరణి



ఆత్మకూరు(ఎం) మండలం కొరకల్ గ్రామంలో కర్రలే విద్యుత్ స్తంభాలుగా..

254 సబ్‌స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా

ఉమ్మడి జిల్లాలో సుమారు 332 సబ్‌స్టేషన్ల ద్వారా వ్యవసాయ, పరిశ్రమ, గృహ అవసరాలకు విద్యుత్ సరఫరా చేస్తున్నారు. కాగా, విద్యుత్ సక్రమ పంపిణీ గాను గ్రామాలకు అనుబంధంగా 789వ్యవసాయ ఫీడర్, మండల, పట్టణపరిధిలో 173పీడర్లను ఏర్పాటు చేసి11/440కెవి ద్వారా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. కానీ, రైతులకు, వినియోగదారులకు అవసరాల మేరకు విద్యుత్ అందడం లేదని పెదవి విరుస్తు న్నారు. ప్రభుత్వం 24గంటల విద్యుత్ సరఫరా అని చెబుతున్నా.. ఎప్పుడు వస్తుందో... ఎప్పుడు పోతుందో... తెలియని పరి స్థితి. అధికారులకు విద్యుత్ బిల్లులు వసూలు చేయ డంలో ఉన్న శ్రద్ధ, కరెంట్ సరఫరాలో లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా, సాధారణంగా 100కెవికి 150కనెక్షన్లు ఉండాలి. కానీ, ప్రస్తుతం 150 నుంచి 200 కనెక్షన్లు ఉంటున్నాయి. దీంతో ట్రాన్స్‌ఫార్మర్‌పై అదనపు భారం పడి లోవోల్టేజీ సమస్య ఎదురవుతు న్నట్లు తెలుస్తుంది.

రైతులకు తప్పని తిప్పలు



కారణంగా ప్రజలకు కరెంటు కష్టాలు తప్పడం లేదు. నైరుతి బుతుపవనాల రాక, తొలకరి జల్లులు పడుతుండడంతో రైతులు ఖరీఫ్‌కు సిద్ధమయ్యారు. దీంతో ఉమ్మడి జిల్లాలో విద్యుత్ కనెక్షన్లు పెరగడంతోపాటు వినియోగం కూడా పెరిగింది. కాగా, ప్రభుత్వం 24గంటల కరెంట్ అనే చెప్పినప్పటికీ,గ్రామాలలో రోజుకు రెండు, మూడు గంటల అప్రకటిత కోత నడుస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వేసవిలో కరెంట్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకునప్పటికీ రెండు నెలలుగా అధికారులు అప్రకటిత కోతలు విధిస్తున్నట్లు రైతులు, వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్రకటిత కోతతో ఎప్పుడు వస్తాందో.. ఎప్పుడో పోతుందో... తెలియక వ్యాపారాలు ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ, గృహ, చిన్న, పెద్ద పరిశ్రమల కనెక్షన్లు 13,72,824 ఉన్నట్లు సమాచారం. నిత్యం ఉమ్మడి జిల్లావాసులు 26.09మిలియన్ల యూనిట్స్ విద్యుత్ వినియోగం చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అంతే పరి మాణంలో 1207 మెగావాట్ల విద్యుత్ సరఫరా అవుతుందని, విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని, స్థానిక సమస్యలే కోతలకు కారణమని జిల్లా ఎస్ఈ భిక్షపతి చెబుతున్నారు. ఈ నేపధ్యంలో వినియోగానికి సరపడా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, లూజ్‌లైన్లు లేకుండా చూడాలని, మరమ్మతుల పేరుతో కోతలు విధించకుండా కరెంట్ సరఫరా చేయాలని రైతులు, విద్యుత్ వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో వ్యవసాయ, గృహ, చిన్న, పెద్ద పరిశ్రమల కనెక్షన్లు 13,72,824, వ్యవసాయ కనెక్షన్లు 3,11,451, పరిశ్రమలు, గృహ కనెక్షన్లు 10,01, 368, అన్ అథరైజ్డ్ 35,500, రిజిష్టన్‌లో ఉన్న కనెక్షన్లు 24,505, మొత్తం 12,72,824 కనెక్షన్లు ఉన్నాయి.

రెండు నెలుగా ఇబ్బందులు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వివిధ మండలాల్లో రెండు నెలలుగా విద్యుత్ కోతలతో రైతులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. నడిగూడెం మండలంలో మూడు నెలలుగా చిలుకూరు, మేళ్లచెర్వు, హుజుర్‌నగర్, మునగాల మండలాల్లో రెండు నెలలుగా అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం చెప్పినట్లుగా 24గంటలు కోతలు లేని విద్యుత్ సరఫరా చేసి ఇబ్బంది లేకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కానరాని రక్షణ కంచె



రక్షణ కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. భూదాన్‌పోచంపల్లిలోని రాంనగర్ కాలనీలోని మెయిన్ రోడ్డు, మహమ్మాయి కాలనీ, పద్మశాలి సభావేదిక వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు జనావాసాల మధ్య ప్రమాదకరంగా మారాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధితాధికారులు స్పందించి రక్షణ కంచెను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- భూదాన్‌పోచంపల్లి

శిథిలావస్థలో స్తంభాలు



కేతేపల్లి మండలం వివిధ గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. మండల పరిధిలోని గుడివాడ, కేతేపల్లి, తుంగతుర్తి గ్రామాల్లోని బీసీ, ఎస్సీ కాలనీల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. సిమెంట్ స్తంభాలకు ఇనుప చువ్వలు తేలి, ఇనుప స్తంభాలు తుప్పుపట్టి ప్రమాదకరంగా మారాయి. దాదాపు 40 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన స్తంభాలు ప్రస్తుతం తుప్పుపట్టి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి. ఇదే గ్రామంలోని 20నివాస గృహాల మీదుగా వెళుతున్న 33కేవీ విద్యుత్ లైన్ మరింత ప్రమాదకరంగా మారింది.

- కేతేపల్లి

రోడ్డు దిగితే షాకే..!



రామన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణగోడ లేకపోవడంతోపాటు ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు వెళ్లడం, చేతికందే ఎత్తులో తీగలు ఉండడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా, రోడ్డు పక్కనే రక్షణ గోడ లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని పలుమార్లు ఆంధ్రజ్యోతి ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి అక్కడకక్కడ స్తంభాలను మార్చారు.

- రామన్నపేట

అంగట్లో ప్రమాదం..!



దేవరకొండ డివిజన్‌లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు మృత్యుకుహరాలుగా మారాయి. రోడ్ల పైనే ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు ఉండడంతో తరచూ ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. దేవరకొండ ప్రధాన రహదారిపై కూరగాయల మార్కెట్ పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎలాంటి రక్షణ వలయం లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. దేవరకొండ పట్టణంలో సైతం రోడ్లపైనే విద్యుత్ స్తంభాలు ఉండడంతో రాత్రివేళలో లారీలు స్తంభాలను ఢీకొని విద్యుత్ సరఫరా నిలిచి పోవడం సర్వ సాధారణమైంది.

- దేవరకొండ

ఆదమరిస్తే టాప్ లేచిపోద్ది..!





హుజూర్‌నగర్ మండలంలోని అనేక గ్రామాల్లో దశాబ్దాల క్రితం ఏర్పాటు విద్యుత్ లైన్లతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. పట్టణంలోని గోవిందాపురం, అంబేద్కర్ కాలనీ, ఇందిరా సెంటర్, లక్కవరం రోడ్డు, పీర్లచావిడి సెంటర్, టీచర్స్ కాలనీ, మెయిన్‌రోడ్డు, లింగగిరి రోడ్డు, ఎన్ఎస్‌పీ క్యాంప్, మిర్యాలగూడ రోడ్డులో ఎక్కడ చూసినా ఇళ్లపై నుంచి విద్యుత్ లైన్లు ప్రమాదకరంగా మారాయి. దశాబ్దాలుగా విద్యుత్ లైన్లు మార్చకపోవడంతో సమస్య జటిలంగా మారింది. హుజూర్‌నగర్ మండలంలోని అనేక గ్రామాలలోను వేళాడుతున్న విద్యుత్ తీగలతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు.

- హుజూర్‌నగర్

కరెంట్‘టెన్షన్’











ఉమ్మడి జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలు ఇలా ప్రమాదకరంగా మారాయి.



ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల కోసం వారం రోజులుగా ఎదురుచూపులు


జంక్షన్‌లో టెన్షన్..!



ఇండ్లమీద నుంచి 11కేవీ, 33 కేవీ విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ్డులో రహదారి వెంట ఉన్న జంక్షన్‌లో మిర్యాలగూడ నుంచి వచ్చే లైన్, దిర్శించర్ల నుంచి వచ్చే లైన్లను ఇక్కడ కలుపుతారు. లైన్ ఆగిపోయినప్పుడు వెంటనే మరో లైన్‌లోకి విద్యుత్ ఇస్తారు. ఈ జంక్షన్ ప్రమాదకరంగా ఉంది.

- నేరేడుచర్ల

అటు ఇటు ఇళ్లు... మధ్యలో...



ప్రభుత్వం సూర్యాపేట జిల్లాకేంద్రంలో ఇటీవల పేదలకోసం నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ల సముదాయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇళ్లకు ఆనుకుని దగ్గరగా వెళ్తున్నాయి. ఇంకా ఇళ్లలోకి ప్రజలు గృహ ప్రవేశాలు చేయలేదు. దీంతో విద్యుత్ అధికారులు ముందుగానే స్పందించి ప్రమాదకరంగా ఉన్న తీగలను మారిస్తే ప్రమాదాలను నివారించినట్లవుతుంది.

యమపాశాలా.. విద్యుత్ తీగలా..?



చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ తీగలు యమపాశాలుగా మారి ప్రజల ప్రాణాలను హరిస్తున్నాయి. చౌటుప్పల్ పట్టణంలో 40సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ తీగలు నేటికి అలాగే ఉండడంతో పట్టణ విస్తరణకు అడ్డంకిగా మారుతున్నాయి. పట్టణ శివారులోని కంచరకుంట్ల కాలనీ, కంఠ మహేశ్వర కాలనీ, మల్లికార్జున్ నగర్ కాలనీలో విద్యుత్ తీగలు కాలనీ మీదుగా వెళ్తున్నాయి.

- చౌటుప్పల్ రూరల్

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు


11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
